http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

గురువారం 12 డిసెంబర్ 2024

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5   వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad






### నేటి నుంచే సచివాలయంలో

## 'ఫేషియల్ రికగ్నైజేషన్ అటెండెన్స్' అమలు

హైదరాబాద్

ఈ నెల 12వ తేదీ నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఫేషియల్ రికగ్నైజేషన్ అటెండెన్స్ విధానాన్ని అమలు చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. సచివాలయంలో పని చేసే అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి ఈ అటెండెన్స్ వర్తించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఔట్ సోర్సింగ్, సచివాలయం హెడ్ నుంచి వేతనాలు పొందే ప్రతి ఉద్యోగికి వర్తించనున్నట్లు పేర్కొన్నారు.

# ఢిల్లీ కేంద్రంగా రేవంత్ మంత్రాంగం!

ఏడాది పాలన పూర్తి చేసుకున్న రేవంత్ జైపూర్ వెళ్లారు

అక్కడ వివాహానికి హాజరైన తరువాత ఢిల్లీ వెళ్లనున్నారు

రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టుల పైన చర్చించనున్నారు

ఆ తరువాత పార్టీ అధినాయకత్వంతోనూ రేవంత్ భేటీ కానున్నారు.



హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ ఢిల్లీ పర్యటన ఆసక్తి కరంగా మారుతోంది. ఏడాది పాలన పూర్తి చేసుకున్న రేవంత్ జైపూర్ వెళ్లారు. అక్కడ వివాహానికి హాజరైన తరువాత ఢిల్లీ వెళ్లనున్నారు. కేంద్ర మంత్రు లను కలవనున్నారు. రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టుల పైన చర్చించనున్నారు. ఆ తరువాత పార్టీ అధినాయకత్వంతోనూ రేవంత్ భేటీ కానున్నారు. మంత్రివర్గ విస్తరణ పైన మరోసారి చర్చ మొదలైంది. అదే విధంగా నామినేటెడ్ పోస్టుల భర్తీ అంశం చర్చించనున్నట్లు తెలుస్తోంది. రేవంత్ ఢిల్లీ టూర్ తరువాత రాష్ట్రంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. కేంద్ర మంత్రులతో భేటీ సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటనలో కీలక అంశాల పైన నిర్ణయాలు జరిగే ఛాన్స్ ఉంది. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతుండటంతో రేవంత్ అక్కడే కేంద్ర మంత్రులను కలవనున్నారు. కేంద్రం నుంచి - మిగతా3లో

# బీజేపీ ఆపరేషన్

- అమరావతి వయా తెలంగాణ!
- దక్షిణాదిన బీజేపీ ప్రస్తుతం సొంతంగా ఏ రాష్ట్రంలోనూ అధికారంలో లేదు
- ఏపీలో ఎన్డీఏ కూటమి అధికారంలో కొనసాగుతోంది
- జమిలికి ముందే తమ తాజా వ్యూహాలకు కార్యాచరణ
- బీజేపీ కొత్త ప్లాన్ బీజేపీ జమిలి ఎన్నికల దిశగా కసరత్తు చేస్తూనే.. కొత్త వ్యూహాలు తెర మీదకు తెస్తోంది
- తెలుగు రాష్ట్రాల్లో బీసీ ఓటింగ్ పైన పట్టు సాధించేందుకు క్రిష్ణయ్య కు రాజ్యసభ సీటు కేటాయించినట్లు స్పష్టం



హైదరాబాద్

బీజేపీ పక్క వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. జమిలి ఎన్నికల దిశగా కసరత్తు చేస్తున్న వేళ తెలుగు రాష్ట్రాల పైన గురి పెట్టింది. దక్షిణాదిన బీజేపీ ప్రస్తుతం సొంతంగా ఏ రాష్ట్రంలోనూ అధికారంలో లేదు. ఏపీలో ఎన్డీఏ కూటమి అధికారంలో కొనసాగుతోంది. దీంతో, జమిలికి ముందే తమ తాజా వ్యూహాలకు కార్యాచరణ ప్రారంభించింది. బీజేపీ తీసుకున్న తాజా నిర్ణయం వెనుక ఆసక్తి కర సమీకరణాలు తెర మీదకు వస్తున్నాయి. బీజేపీ కొత్త ప్లాన్ బీజేపీ జమిలి ఎన్నికల దిశగా కసరత్తు చేస్తూనే.. కొత్త వ్యూహాలు తెర మీదకు తెస్తోంది. జమిలికి వెళ్తే దక్షిణాది నుంచి సీట్లు పెంచుకునే ఎత్తుగడలు ప్రారంభించింది. ఏపీలో ఎన్డీఏ కూటమి అధికారంలో ఉండటంతో.. తెలంగాణలోనూ కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది. - మిగతా3లో



## మంచు ఫ్యామిలీలో వివాదానికి ఫుల్‌స్టాప్?

- మనోజ్ మాటల్లో మతలబు అదేనా..
- నాలుగు రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మోహన్ బాబు ఫ్యామిలీ వార్
- ఆస్తి పంపకాల విషయంలో కుటుంబ సభ్యులు కూర్చుని మాట్లాడుతుండగా గొడవ జరగడంతో ఒకరిపై మరొకరు దాడి చేసుకున్నట్లు ప్రచారం
- ఆ తర్వాత రాత పూర్వకంగా పోలీసులకు ఫిర్యాదు

## సోషల్ మీడియా వేధింపులపై చర్యలు తీసుకోవచ్చు



- రాష్ట్రాలకు కేంద్రం క్లారిటీ..
- సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం చేస్తూ ఇతరులను దూషించటం సహా సైబర్ నేరాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవచ్చు
- కేసుల విషయంలో సంబంధిత చట్టంలోని సెక్షన్ ప్రకారం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా చర్యలకు ఉపక్రమించవచ్చు.
- వ్యక్తుల డేటా, వ్యక్తిగత స్వేచ్ఛ, హక్కులను కాపాడేందుకు డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్టివ్ 2023 కూడా అమలులో ఉంది



### 2035 నాటికి భారత్‌కు

## సొంత స్పేస్‌స్టేషన్

- ప్రకటించిన కేంద్రమంత్రి జితేంద్ర సింగ్..!
- సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించుకోబోతున్నాం
- 2040 నాటికి చంద్రుడిపై భారతీయుడు కాలుమోపుతారు.
- ప్రస్తుతం దేశాలకు స్పేస్‌స్టేషన్స్ ఉన్నాయి
- భారత్ సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మిస్తే.. చారిత్రాత్మక విజయంతో పాటు సొంత స్పేస్‌స్టేషన్ ఉన్న మూడోదేశంగా నిలవనున్నది.

# అధికారమిస్తే అస్థిత్వాన్ని దెబ్బతీస్తారా?



- రాహుల్ గాంధీకి కేటీఆర్ లేఖ
- తెలంగాణ బతుకు ఛిద్రమవుతుంటే ప్రేక్షక పాత్ర వహిస్తారా? అని నిలదీత
- కాంగ్రెస్ పాలనలో అందరూ బాధితులే అయ్యారని విమర్శ
- బీఆర్ఎస్ తలుచుకుంటే రాజీవ్, ఇందిరా గాంధీ విగ్రహాలు ఉండేవా? అని ఆగ్రహం
- ఢిల్లీకి అందే మూటల మీద ఉన్న శ్రద్ధ.. మీరిచ్చిన మాట మీద లేదా.. రాహుల్‌గాంధీని నిలదీసిన కేటీఆర్

హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఫిర్యాదు చేస్తూ లోక్ సభ ప్రతిపక్ష నేత, ఏఐసీసీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేఖ రాశారు. నమ్మి అధికారమిస్తే తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీస్తున్నారని ఆ లేఖలో మండిపడ్డారు. తెలంగాణ బతుకు ఛిద్రమవుతుంటే ప్రేక్షక పాత్ర వహిస్తారా? అని రాహుల్ గాంధీని నిలదీశారు. ఆరు గ్యారెంటీలు సహా ఇచ్చిన హామీలు పత్తా లేకుండా పోయాయన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతుల నుంచి ఆడబిడ్డల వరకు... వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక వర్గం వరకు అందరూ బాధితులే అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా నిర్బంధమేనని... అన్ని రంగాల్లో సంక్షోభం నెలకొందన్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో పేదల బతుకులు మార్చడమే కానీ పేర్లు మార్చలేదన్నారు. కానీ కాంగ్రెస్ అన్నింటినీ - మిగతా3లో



## జగ్‌దీప్ ధన్‌ఖడ్ ప్రభుత్వ ప్రతినిధి

- ప్రజాస్వామ్య పరిరక్షణకే అవిశ్వాసం
- చైర్మన్ రాజ్యసభ సమావేశాలు జరక్కుండా అడ్డుకుంటారు
- ఆయన ప్రవర్తన దేశ గౌరవానికి భంగం కలిగిస్తోంది
- ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తప్పనిసరై ఆయనపై అవిశ్వాస తీర్మానానికి నిర్ణయం తీసుకున్నాం
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

# సోషల్ మీడియా వేధింపులపై చర్యలు తీసుకోవచ్చు

సామాజిక మాధ్యమాల్లో మహిళలను వేధించే, అప్రతిష్ట పాలు చేసే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవచ్చని కేంద్రం స్పష్టం చేసింది. సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం చేస్తూ ఇతరులను దూషించటం సహా సైబర్ నేరాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవచ్చని కేంద్రం పార్లమెంట్‌లో వెల్లడించింది. ఈ క్రమంలో భారతీయ న్యాయ సంహిత 2023 చట్టం సెక్షన్ 78 ప్రకారం మహిళలను వేధించే వారిపై అప్రతిష్టపాలు చేసే వారిపై కూడా చర్యలు తీసుకోవచ్చు. ఇలాంటి కేసుల విషయంలో సంబంధిత చట్టంలోని సెక్షన్ ప్రకారం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా చర్యలకు ఉపక్రమించవచ్చు.

**వ్యక్తిగత స్వేచ్ఛ కాపాడేందుకు**

మహిళలు, పిల్లలపై సైబర్ నేరాలు అరికట్టేందుకు కేంద్ర హోంశాఖ కూడా ప్రస్తుతం సైబర్ క్రైమ్ ప్రివెన్షన్ ఎగైనెస్ట్ ఉమెన్ అండ్ చైల్డ్ చిల్డ్రన్ పథకాన్ని అమలు చేస్తోంది. దీని ప్రకారం వ్యక్తుల డేటా, వ్యక్తిగత స్వేచ్ఛ, హక్కులను కాపాడేందుకు డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్టివ్



2023 కూడా అమలులో ఉంది. టీడీపీ ఎంపీ బైరెడ్డి శబరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా పార్లమెంట్లో కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఈ వివరాలను వెల్లడించింది.

**మోసాలపై చర్యలు**

అయితే గత కొన్ని సంవత్సరాలుగా సైబర్ సెక్యూరిటీ, ఆన్‌లైన్ మోసాల వంటి కార్యకలాపాలు డిజిటల్ ఇండియాలో ప్రధాన అడ్డంకులుగా మారాయి. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్రం కొత్త ఐటీ రూల్స్‌ని ప్రవేశపెట్టింది. దీంతో సోషల్ మీడియా జవాబుదారీతనం ద్వారా డిజిటల్ ఇండియాలో సమస్యలు పరిష్కరించబడతాయి. ఈ క్రమంలో ఆన్‌లైన్ ట్రోలింగ్, ఆన్‌లైన్ మోసాలపై చర్యలు తీసుకోవచ్చు. ఈ చట్టం ద్వారా సామాజిక, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను మరింత సురక్షితంగా వినియోగించుకోవచ్చు.

**జవాబుదారీతనంగా**

కొత్త ఐటి చట్టం ప్రకారం సోషల్ మీడియాలో ఏదైనా కేసు వెలుగులోకి వచ్చినప్పుడు, వినియోగదారుల అనుమతి లేకుండా ఏదైనా పోస్ట్ చేసినట్లయితే లేదా ప్రయత్నించినట్లయితే అది ఆయన ఇమేజ్‌కి హాని కలిగించేలా మారుతుంది. ఈ ఫిర్యాదును నేరుగా సంబంధిత ప్లాట్‌ఫారమ్‌కు పంపవచ్చు. ఆ క్రమంలో జవాబుదారీతనంగా సమస్య పరిష్కరిస్తారు. లేదంటే వెంటనే కేంద్ర ప్రభుత్వానికి ఆయా సమస్యకు సంబంధించి సైబర్ నిపుణులకు ఫోన్ లేదా మెయిల్ చేయవచ్చు.

## రాజ్యాంగ ప్రతిరూపం ధ్వంసంపై నిరసనలు.. హింసాత్మకంగా మారిన బంద్




ముంబై: రాజ్యాంగ ప్రతిరూపం ధ్వంసంపై నిరసనలు వెల్లువెత్తాయి. నిరసనకారులు పిలుపునిచ్చిన బంద్ హింసాత్మకంగా మారింది. ఆందోళనకారులు పలు వాహనాలకు నిప్పుపెట్టడంతోపాటు రాళ్లు రువ్వారు. దీంతో పోలీసులు టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించారు. మహారాష్ట్రలోని పర్భానీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. రైల్వే స్టేషన్ వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు గాజు పెట్టెలో ఉంచిన రాజ్యాంగ ప్రతిరూపాన్ని మంగళవారం సాయంత్రం ఒక వ్యక్తి ధ్వంసం చేశాడు. ముర్తిజాపూర్ గ్రామానికి చెందిన నిందితుడు సోపాన్ పవార్‌ను పట్టుకున్న స్థానికులు పోలీసులకు అప్పగించారు. కాగా, ఈ సంఘటనకు నిరసనగా బుధవారం పర్భానీ జిల్లాలో బంద్ జరిగింది. తొలుత ప్రశాంతంగా కొనసాగిన నిరసనలు తర్వాత హింసాత్మకంగా మారాయి. నిరసనకారులు పలు వాహనాలకు నిప్పు పెట్టారు. రాళ్లదాడికి పాల్పడ్డారు. దీంతో పోలీసులు టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించారు. ఆందోళనకారులను చెదరగొట్టారు. పర్భానీలో 144 సెక్షన్ విధించారు. శాంతి పునరుద్ధరణ చర్యలపై చర్చించడానికి రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాన్ని జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేశారు.

# జగ్‌దీప్ ధన్‌ఖడ్ ప్రభుత్వ ప్రతినిధి

**న్యూఢిల్లీ:** రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్‌పై అవిశ్వాస తీర్మానం నోటీసు ఇవ్వడాన్ని 'ఇండియా' కూటమి నేతలు సమర్థించుకున్నారు. చైర్మన్ రాజ్యసభ సమావేశాలు జరక్కుండా అడ్డుకుంటారని, ఆయన ప్రవర్తన దేశ గౌరవానికి భంగం కలిగిస్తోందని ఆక్షేపణ తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తప్పనిసరై ఆయనపై అవిశ్వాస తీర్మానానికి నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. జగ్‌దీప్ ధన్‌ఖడ్ "ప్రభుత్వ ప్రతినిధి" అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. ధన్‌ఖడ్ చర్యలు భారతదేశ ప్రతిష్టకు భంగకరంగా ఉన్నాయని, ఇది ఆయనపై వ్యక్తిగత పోరాటం ఎంతమాత్రం కాదని బుధవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ ఖర్గే చెప్పారు. ప్రభుత్వానికి అతిపెద్ద ప్రతినిధిగా చైర్మన్ వ్యవహరిస్తున్నారని, సభా కార్యక్రమాలకు అంతరాయం కలుగుతోందంటే ఆయనే ప్రధాన కారణమని, సభను సజావుగా సాగనీయడం లేదని ఆరోపించారు. 1952 నుంచి ఉపరాష్ట్రపతిని తొలగించమని ఒక్కసారి కూడా





విపక్షాలు తీర్మానం చేయలేదన్నారు. ఆ పదవిని నిర్వహించిన వారు నిష్పాక్షికంగా, రాజకీయాలకు అతీతంగా పనిచేయడం, సభా సంప్రదాయాలకు అనుగుణంగానే కార్యక్రమాలు నిర్వహించడం అందుకు కారణమని చెప్పారు. కాగా, రాజ్యసభ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానానికి ఎంపీలు దిగడం దేశ చరిత్రలో ఇదే ప్రథమమని చెబుతున్నారు. ఇండియా కూటమిలోని కాంగ్రెస్, ఆర్‌జేడీ, టీఎంసీ, డీఎంకే, సీపీఐ, సీపీఎం, జేఎంఎం, ఆప్ తదితర పార్టీలకు చెందిన 60 మంది ఎంపీలు ఆ తీర్మానంపై సంతకాలు చేశారు. కాంగ్రెస్ ఎంపీలు జైరాం రమేశ్, సయ్యద్ నాసిర్ హుస్సేన్ సదరు తీర్మానాన్ని గత మంగళవారం రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీకి అందజేశారు. రాజ్యసభ చైర్మన్ ఉపరాష్ట్రపతి కూడా కావడంతో లోక్‌సభలోనూ తీర్మానం ఆమోదం పొందాల్సి ఉంటుంది. అయితే ఈ సమావేశాల్లో అవిశ్వాస తీర్మానంపై చర్చకు సాంకేతికంగా వీలుపడదని, 14 రోజుల ముందు తీర్మానానికి నోటీసు ఇవ్వాల్సి ఉంటుందని రాజ్యసభ సచివాలయం సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. మరోవైపు రాజ్యసభలో ఎన్‌డీఏకి పూర్తి మెజారిటీ ఉందని, ఈ తీర్మానాన్ని తిరస్కరించడం ఖాయమని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు వ్యాఖ్యానించారు.

## 172 దేశాల జీడీపీ కంటే ట్రంప్, మస్క్, వివేక్ రామస్వామి, కార్యవర్గ సభ్యుల ఆస్తులే ఎక్కువట!

**ట్రంప్ కార్యవర్గంలోని వారి ఆస్తుల విలువ 382.2 బిలియన్ డాలర్లు**

**ఎలాన్ మస్క్ సంపద 363.2 బిలియన్ డాలర్లు**

**ట్రంప్ ఆస్తులు 6.2 బిలియన్ డాలర్లు**



ప్రపంచంలో అత్యంత సంపన్న దేశం ఏది? అంటే అమెరికా అని ఠక్కున చెబుతాం. అలాంటి అమెరికాను ఇప్పుడు పాలిస్తోన్న పాలకులు కూడా చాలామంది అత్యంత ధనికులు కావడం గమనార్హం. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సహా ఆయన కార్యవర్గంలో కీలక పదవుల్లో ఉన్న చాలామంది బిలియనీర్లే. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ అధిపతిగా బాధ్యతలు చూస్తున్నారు. యూఎస్ న్యూస్ సంస్థ ప్రకారం... ఎలాన్ మస్క్ సహా ట్రంప్ కార్యవర్గంలోని వారి ఆస్తుల విలువ 382.2 బిలియన్ డాలర్లు. మన కరెన్సీలో రూ.32 లక్షల కోట్లకు పైగానే ఉంటుంది. ప్రపంచంలోని 172 దేశాల జీడీపీ కంటే ట్రంప్ కార్యవర్గంలోని బిలియనీర్ల ఆస్తులే ఎక్కువగా ఉన్నాయి. 2016లో ట్రంప్ తొలిసారి అధ్యక్షుడు అయిన సందర్భంలో ఆయన కార్యవర్గంలోని సభ్యుల ఆస్తుల విలువ 6.2 బిలియన్ డాలర్లు మాత్రమే. రియల్ ఎస్టేట్, హోటల్స్, సోషల్ మీడియా, తదితర వ్యాపారాల్లో ఉన్న ట్రంప్ కూడా కుబేరుడే. డిసెంబర్ 10 నాటికి ఆయన సంపద 6.2 బిలియన్ డాలర్లుగా ఉంది. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సంపద 363.3 బిలియన్ డాలర్లు. యూకే రాయబారిగా ట్రంప్ ప్రతిపాదించిన వారెన్ స్టీఫెన్స్ ఆస్తుల విలువ 3.4 బిలియన్ డాలర్లు. విద్యాశాఖ మంత్రి లిండా మెక్‌మాన్ ఆస్తుల విలువ 3 బిలియన్ డాలర్లు. నాసా అడ్మినిస్ట్రేటర్‌గా ఎంపికైన జరాడ్ ఇస్సాక్‌మెన్ సంపద 1.7 బిలియన్ డాలర్లు. వాణిజ్య మంత్రి హోవర్డ్ లుత్నిక్ ఆస్తులు 1.5 బిలియన్ డాలర్లు. ఎలాన్ మస్క్‌తో పాటు డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీని నడిపించనున్న వివేక్ రామస్వామి సంపద 1 బిలియన్ డాలర్లు. మిడిల్ ఈస్ట్ ప్రత్యేక ప్రతినిధి స్టీవెన్ విట్ కాఫ్, అమెరికాలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంటీరియర్‌కు నేతృత్వం వహించనున్న డౌగ్ బర్గమ్ ఆస్తుల 1 బిలియన్ డాలర్ల చొప్పున ఉన్నాయి.

## విదేశీ వ్యవహారాలపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశం



విదేశీ వ్యవహారాల పై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశమైంది. కొద్దిసేపటి క్రితమే ఈ సమావేశం ప్రారంభమైంది. పార్లమెంట్ హౌస్ బిల్డింగ్‌లో ఈ సమావేశం జరుగుతోంది. ఈ సమావేశంలో భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ .. 'భారత్–బంగ్లాదేశ్ సంబంధాల భవిష్యత్తు' అనే అంశంపై కీలక ఉపన్యాసం చేయనున్నారు. ఇటీవల షేక్ హసీనా పదవీచ్యుతురాలు అయినప్పటి నుంచి భారత్–బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు సన్నగిల్లుతూ వచ్చాయి. బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై దాడులు పెరిగాయి. కొన్ని రోజుల క్రితం బంగ్లాదేశ్‌లోని ఇస్కాన్‌కు చెందిన చిన్మయి క్రిష్ణదాస్‌ను బంగ్లాదేశ్ పోలీసులు అరెస్ట్ చేయడంతో ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత బలహీనమయ్యాయి. ఈ నేపథ్యంలోనే రెండు రోజుల క్రితం భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బంగ్లాదేశ్‌లో పర్యటించారు. ఆ దేశంలోని కీలక నేతలతో సమావేశమై.. రెండు దేశాల మధ్య సంబంధాలను మెరుగుపర్చే ప్రయత్నం చేశారు. ఇవాళ బంగ్లాదేశ్ నుంచి తిరిగొచ్చిన ఆయన.. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో బంగ్లా టూర్ వివరాలను వెల్లడించనున్నారు.

## రాజ్‌నాథ్‌కు రాహుల్ వినూత్న గిఫ్ట్

**న్యూఢిల్లీ:** పార్లమెంటు సమావేశాల్లో పలు అంశాలపై చర్చకు పట్టుబడుతూ విపక్ష సభ్యులు, బీజేపీ మధ్య ఓవైపు ప్రతిష్ఠంభన కొనసాగుతుండగా, మరోవైపు పార్లమెంటు ఆవరణలో కాంగ్రెస్ నేతలు 'అదానీ' అంశంపై చర్చ జరపాలంటూ వినూత్న రీతిలో నిరసనలు కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ నేతలు బుధవారంనాడు పార్లమెంటు వెలుపల నిలబడి సభలకు హాజరవుతున్న బీజేపీ నేతలకు త్రివర్ణ పతాకం, గులాబీలు అందించారు. ఆ సమయంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అక్కడకు రావడంతో రాహుల్ గాంధీ వేగంగా వెళ్లి ఆయన చేతికి త్రివర్ణ పతాకం, గులాబీ అందించారు. రక్షణమంత్రికి రాహుల్ గులాబీ ఇవ్వడం అంతా ఆసక్తిగా వీక్షించారు. 'అదానీ' అంశంపై పార్లమెంటులో చర్చకు కాంగ్రెస్ పట్టుబడుతుండగా, కాంగ్రెస్–సోరోస్ సంబంధాలను బీజేపీ నిలదీస్తోంది. దీంతో సభా కార్యక్రమాలకు సజావుగా ముందుకు సాగడం లేదు.

## బంగ్లాదేశ్ మాటలతో వినకపోతే..

# ఆర్ఎస్ఎస్ నేత కీలక వ్యాఖ్యలు

**నాగపూర్:** బంగ్లాదేశ్‌లో మైనారిటీలు, ముఖ్యంగా హిందువులపై కొనసాగుతున్న దాడులపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నేత సునీల్ అంబేకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. సంప్రదింపులతో హింసాకాండ ఆగకపోతే మరో పరిష్కార మార్గాన్ని అన్వేషించాలని కేంద్రానికి ఆయన సూచించారు. బంగ్లాలో మైనారిటీలపై దాడులను ఖండిస్తూ సకల హిందూ సమాజ్ ఆధ్వర్యంలో నాగపూర్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో అంబేకర్ పాల్గొని ప్రసంగించారు. 'కేంద్రం గట్టి ప్రయత్నం చేయాలి, మరిన్ని పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. చర్చలతో సమస్య పరిష్కారమవుతుందని ఆశిస్తున్నాను. చర్చలు విఫలమైతే మాత్రం మరో మార్గాన్ని అన్వేషించాలి. మన ఆలయాలు తగులబెడుతున్నారు, లూటీ చేస్తున్నారు, మహిళలను చిత్రహింసలు పెడుతున్నారు. అసలేం జరుగుతోందంటూ ప్రతి హిందువు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాడు. ఇలాంటి ఘటనలను కేవలం ఖండించడం, మనస్తాపం చెందడంతో సరిపోదు. వీటికి అతీతంగా ఏం చేయాలనేది ఆలోచించి ముందుకు వెళ్లాలి" అని అంబేకర్ సూచించారు. హిందూ కమ్యూనిటీని కూకటి వేళ్లతో పెకిలించాలనే లక్ష్యంతోనే బంగ్లాలో హింస జరుగుతోందని అంబేకర్ అభిప్రాయపడ్డారు. బంగ్లాదేశ్‌లో మాత్రమే కాదు, పాకిస్థాన్‌లోనూ హిందువులపై దాడులు జరుగుతున్నాయని, హిందువులపై దాడులను మనం ఎంతమాత్రం సహించరాదని సూచించారు. మనం అచేతనంగా ఉండిపోతే



మన మౌనాన్ని భవిష్యత్ తరాలు ప్రశ్నిస్తాయని హెచ్చరించారు. నోబెల్ శాంతి బహుమతి అందుకున్న వ్యక్తి (మహ్మద్ యూనస్) నడుపుతున్న దేశంలోనే (బంగ్లాదేశ్)లోనే శాంతి లేదన్నారు. మైనారిటీలపై అకృత్యాలను అడ్డుకునేందుకు ఆయన చేస్తున్నదేమీ లేదని తప్పుపట్టారు. బంగ్లాదేశ్‌లో అలజడులు సృష్టిస్తున్న విదేశీ శక్తులను గుర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆ విదేశీ శక్తుల గుట్టు బయటపెట్టి, దేశ విదేశాల్లో ఎక్కడా హిందువులపై దాడులు జరక్కుండా అడ్డుకట్టు వేయాలని సూచించారు. హిందువులపై జరుగుతున్న హింసాకాండకు వ్యతిరేకంగా ప్రపంచదేశాల మద్దతును కూడగట్టాలని కేంద్రానికి సంఘ్ ఇటీవల పిలుపునిచ్చిన నేపథ్యంలో అంబేకర్ తాజా వ్యాఖ్యలు మరింత ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్‌స్టేషన్..

అంతరిక్షరంగంలో భారత్ చరిత్ర సృష్టిస్తున్నది. ఎప్పటికప్పుడు సరికొత్త విజయాలను సాధిస్తూ వస్తున్నది. తాజాగా కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ కీలక ప్రకటన చేశారు. 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్ ఉంటుందని వెల్లడించారు. సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించుకోబోతున్నామన్నారు. అలాగే, 2040 నాటికి చంద్రుడిపై భారతీయుడు కాలుమోపుతారన్నారు. ఫిబ్రవరి 27న తిరువనంతపురంలో గగన్‌యాన్ మిషన్‌ను సంబంధించిన వ్యోమగాముల పేర్లను ప్రకటించిన అనంతరం.. ప్రధాని నరేంద్ర మోదీ 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్ ఉంటుందని చెప్పారు. ఇప్పుడు ఈ కల త్వరలోనే నెరవేరబోతున్నది. ప్రస్తుతం దేశాలకు స్పేస్‌స్టేషన్స్ ఉన్నాయి. భారత్ సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మిస్తే.. చారిత్రాత్మక విజయంతో పాటు సొంత స్పేస్‌స్టేషన్ ఉన్న మూడోదేశంగా నిలువనున్నది. భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ భారత్ స్పేస్ స్టేషన్ కోసం ప్రణాళికలు రూపొందించింది. 52 టన్నుల బీఏఎస్ తొలుత ముగ్గురు వ్యోమగాములు వెళ్లొచ్చు. భవిష్యత్‌లో దాని సామర్థ్యాన్ని ఆరుకి పెంచే యోచనలో ఉన్నది. బెంగళూరులోని యూఆర్‌రావు శాటిలైట్ సెంటర్‌లో జరిగిన కన్నడ సాంకేతిక సదస్సులో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడయ్యాయి. బీఏఎస్ అనేది లైఫ్ సైన్సెస్, మెడిసిన్ రంగాల్లో శాస్త్రీయ పరిశోధనలకు మద్దతు ఇచ్చేందుకు, అంతరిక్ష పరిశోధనలను మెరుగుపరిచేందుకు భారత్ అభివృద్ధి చేస్తున్న మాడ్యులర్ స్పేస్ స్టేషన్. తొలి మాడ్యుల్ 2028లో ఎల్‌వీఎం3 వాహకనౌక ద్వారా ప్రారంభించనున్నట్లు భావిస్తున్నారు. నాలుగు సంవత్సరాల తర్వాత స్పేస్‌స్టేషన్ రూపుదిద్దుకుంటుంది. స్పేస్‌స్టేషన్ మాడ్యూల్స్‌ని పలు దశల్లో నింగిలోకి పంపి.. ఆ తర్వాత అంతరిక్షంలోనే వాటిని అనుసంధానిస్తారు. 2035 నాటికి స్పేస్‌స్టేషన్ పూర్తవుతుంది. ప్రస్తుతం విశ్వంలో ఒకే స్పేస్‌స్టేషన్ ఉన్నది. దీన్ని నానా అనేక దేశాల సహకారంతో నిర్మించింది. ప్రస్తుతం చైనా సైతం సొంతంగా ఇంటర్‌నేషనల్ స్పేస్‌స్టేషన్‌ను నిర్మిస్తున్నది. భారత్ సైతం బీఎస్ఏని నిర్మిస్తే మూడోదేశంగా నిలువనున్నది. ఈ స్టేషన్‌కు భారత అంతరిక్ష కేంద్రంగా నామకరణం చేశారు. ఇది భవిష్యత్తులో అంతరిక్ష యాత్రల కోసం మైక్రోగ్రావిటీ, మానవ ఆరోగ్యం, లైఫ్ సస్టెయినింగ్ టెక్నాలజీస్‌పై అధ్యయనానికి అనుమతి ఇస్తుంది. అమెరికా, చైనా దేశాలు ఇప్పటికే తమ వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపుతున్నాయి. తాజాగా ఆ జాబితాలో భారత్ పేరు సైతం చేరనున్నది. ఈ ప్రాజెక్ట్ లక్ష్యం యువ శాస్త్రవేత్తలను ప్రేరేపించడంతో పాటు అంతరిక్షరంగంలో కొత్త వ్యాపార అవకాశాలను సృష్టించడం. చంద్రయాన్–1తో చంద్రుడిపై తొలిసారిగా నీటిజాడలను గుర్తించింది. ఆ తర్వాత చంద్రయాన్–3తో దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలిదేశంగా ఇస్రో నిలిచింది. భారత్ స్పేస్ స్టేషన్ సైతం గర్వకారణంగా నిలువనున్నది. అదే సమయంలో అంతరిక్ష పరిశోధనల్లో భారత దేశ స్థానాన్ని సుస్థిరం చేయనున్నది.

## ప్రతిపక్షాల నిరసనల నడుమే రైల్వే సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం



ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్నా పార్లమెంట్‌లో ప్రభుత్వం తన పంతం నెగ్గించుకుంది. విపక్ష ఎంపీల ఆందోళనల నడుమే రైల్వే సవరణ బిల్లు–2024కు లోక్‌సభ ఆమోదముద్ర వేయించుకుంది. ఈ ఏడాది ఆగస్టు 9న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా రైల్వే సవరణ బిల్లును రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఆ బిల్లుకు ఇవాళ ఆమోద ముద్ర పడింది. రైల్వే సవరణ బిల్లు చట్టంగా మారితే రైల్వేల ప్రైవేటీకరణకు దారితీస్తుందని విపక్ష పార్టీల ఎంపీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందుకే బిల్లుకు వ్యతిరేకంగా వారు సభలో నినాదాలు చేశారు. కానీ విపక్షాల నిరసనల నడుమే ప్రభుత్వం రైల్వే సవరణ బిల్లు లోక్‌సభ ఆమోదముద్ర వేయించుకుంది. ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్టుగా ఈ బిల్లుతో రైల్వేల ప్రైవేటీకరణ జరగదని, రైల్వే బోర్డు పనితీరు మెరుగుపడుతుందని మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు.

## ప్రత్యేక రాష్ట్రం కోసం రైళ్ల దిగ్బంధం.. పలు రైళ్లు రద్దు, కొన్ని దారి మళ్లింపు



గౌహతి: ప్రత్యేక రాష్ట్రం డిమాండ్ కోసం ఆందోళనకారులు రైళ్ల దిగ్బంధం చేపట్టారు. రైల్వే స్టేషన్ వద్ద రైలు పట్టాలపై నిరసన తెలిపారు. దీంతో పలు రైళ్లు రద్దు కాగా, మరికొన్ని దారి మళ్లాయి. ఈ నేపథ్యంలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బస్సులు, పలు వాహనాల్లో వారిని గమ్యస్థానాలకు చేర్చారు. అస్సాంలోని కూచ్ బెహార్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కూచ్ బెహార్ ప్రత్యేక రాష్ట్రం డిమాండ్ కోసం గ్రేటర్ కూచ్ బెహార్ పీపుల్స్ అసోసియేషన్ (జీసీపీఏ) బుధవారం రైళ్ల దిగ్బంధానికి పిలుపునిచ్చింది. దీంతో అలీపుర్‌దూర్ డివిజన్‌లోని జోరాయ్ రైల్వే స్టేషన్ వద్దకు ఐదు వేల మందికిపైగా జనం చేరుకున్నారు. రైలు పట్టాలపై నిరసన తెలిపారు. రైళ్ల రాకపోకలను అడ్డుకున్నారు.

కాగా, రైళ్ల దిగ్బంధంపై నార్త్‌ఈస్ట్ ఫ్రాంటియర్ రైల్వే (ఎన్ఎఫ్ఆర్) స్పందించింది. న్యూ జల్‌పైగురి %–% గౌహతి, బొంగైగావ్–న్యూ జల్‌పైగురి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్లతో సహా పలు రైళ్లను రద్దు చేసింది. అలాగే బ్రహ్మపుత్ర మెయిల్, కామరూప్ ఎక్స్‌ప్రెస్, రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్లు, వివేక్ ఎక్స్‌ప్రెస్ వంటి పలు రైళ్లను దారి మళ్లించింది.

మరోవైపు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ నేపథ్యంలో పలు రైల్వే స్టేషన్లలో చిక్కుకున్న ప్రయాణికుల కోసం బస్సులు, ఇతర వాహనాలను రైల్వే అధికారులు ఏర్పాటు చేశారు. ఆ వాహనాల్లో ఇతర రైల్వే స్టేషన్లు, గమ్యస్థానాలకు చేర్చారు. అలాగే భద్రత కోసం భారీగా పోలీసులు, ఆర్పీఎఫ్‌ను మోహరించారు.

http://www.agnidharanews.com
అగ్నిధార
నిజాల నిప్పు కణిక

# మంచు ఫ్యామిలీలో వివాదానికి ఫుల్‌స్టాప్?

మంచు మోహన్ బాబు కుటుంబంలో నెలకొన్న వివాదం సద్దుమణిగినట్లేనా.. ఫ్యామిలీ వార్‌కు ఎండ్ కార్డు పడిందా అంటే ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఆదివారం మొదలైన ఈ వివాదం నాలుగు రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. తనపై మోహన్‌బాబు దాడిచేశారని మంచు మనోజ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఆ తర్వాత మనోజ్, మౌనికపై మోహన్‌బాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆస్తి పంపకాల విషయంలో కుటుంబ సభ్యులు కూర్చుని మాట్లాడుతుండగా గొడవ జరగడంతో ఒకరిపై మరొకరు దాడి చేసుకున్నట్లు ప్రచారం జరిగింది. ఆదివారం మంచు మనోజ్ పోలీసులకు ఫోన్ చేసి తనపై తండ్రి మోహన్‌బాబు, ఆయన అనుచరులు దాడి చేశారని సమాచారం ఇచ్చారు. ఆ తర్వాత రాత పూర్వకంగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. తొలుత తమ కుటుంబంలో ఎలాంటి వివాదం లేదని మోహన్‌బాబు వర్గం మీడియాకు సమాచారం ఇచ్చినప్పటికీ, మనోజ్ వెనక్కి తగ్గకపోవడంతో ఫ్యామిలీ వార్ రోడ్డుకెక్కింది. సోమవారం మోహన్‌బాబు సైతం మంచు మనోజ్, మౌనిక తమపై దాడి చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో మనోజ్ ఫిర్యాదుపైన, మోహన్‌బాబు కంప్లైంట్‌పై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. మంగళవారం దుబాయి నుంచి మోహన్‌బాబు పెద్ద కుమారుడు విష్ణు హైదరాబాద్ వచ్చారు. ఆ తర్వాత మోహన్‌బాబు ఇంటి వద్ద మనోజ్, విష్ణు తరపున బౌన్సర్లు భారీగా మోహరించారు. ఒకానొక దశలో ఇరు



వర్గాలకు సంబంధించిన బౌన్సర్లు ఘర్షణకు దిగిన విషయం తెలిసిందే. మంగళవారం రాత్రి తన తండ్రికి ఆరోగ్యం బాగోలేదని హైదరాబాద్‌లోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో మోహన్‌బాబును విష్ణు అడ్మిట్‌చేశారు. మరోవైపు పోలీసులు విచారణకు హాజరుకావాలంటూ మోహన్‌బాబు, మనోజ్‌కు నోటీసులు జారీ చేశారు. పోలీసుల విచారణకు హాజరైన తర్వాత మంచు మనోజ్ వైఖరిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. మరోవైపు తన తండ్రి దేవుడిలాంటి వాడని వ్యాఖ్యలు చేయడంతో మంచు ఫ్యామిలీ వార్‌కు శుభం కార్డు పడిందనే చర్చ జరుగుతోంది.

**పోలీసుల విచారణ తర్వాత**

విచారణకు రావాలని పోలీసులు పిలవడంతో మంచు మనోజ్ ఇవాళ విచారణకు హాజరయ్యారు. బుధవారం సాయంకాలం మీడియాతో మాట్లాడటానని, అన్ని విషయాలు వివరిస్తానని చెప్పిన మంచు మనోజ్ పోలీసుల విచారణ తర్వాత మీడియా సమావేశాన్ని రద్దు చేసుకున్నారు. తమ కుటుంబంలో చోటుచేసుకున్న వివాదం త్వరలోనే సమసిపోతుందని, తన తండ్రి దేవుడిలాంటి వారని, కొందరు వ్యక్తుల ప్రభావానికి ఆయన లోనయ్యారని మనోజ్ చెప్పుకొచ్చారు. మరోవైపు మోహన్‌బాబు ఆసుపత్రిలో చేరడం, కుటుంబ వివాదం రచ్చకెక్కడంతో అనేకమంది తీవ్రంగా విమర్శలు చేయడంతో పాటు.. సినీ రంగంలో కొందరు ప్రముఖులు ఈ వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించుకోవాలని, రోడ్డుకెక్కద్దని చెప్పడంతో మనోజ్ ఈ వివాదానికి ఫుల్‌స్టాప్ పెట్టాలనే ఆలోచనకు వచ్చినట్లు తెలుస్తోంది. మరోవైపు మోహన్‌బాబు సైతం మనోజ్‌తో వివాదానికి ఎండ్ కార్డు పెట్టాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. మనోజ్, మోహన్‌బాబు మధ్య మధ్యవర్తిత్వం కోసం హైదరాబాద్ సిటీకి చెందిన ఓ ప్రముఖ వ్యక్తి రాయబారం నడిపినట్లు తెలుస్తోంది.

**విష్ణు వెనక్కి తగ్గారా..**

ఎప్పుడు మంచి జోష్‌లో ఉండే విష్ణు ఫ్యామిలీ వివాదంలో కొంచెం వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. ప్రస్తుత వివాదం చిలికి చిలికి గాలివానగా మారడంతో తండ్రి, కొడుకుల మధ్య సెటిల్‌మెంట్ కోసం విష్ణు ఒక అడుగు వెనక్కి వేశారనే ప్రచారం జరుగుతోంది. నిజంగానే మంచు ఫ్యామిలీలో వివాదం ఇంతటితో సద్దుమణుగుతుందా.. లేదా కొనసాగుతుందా అనేది తెలియాలంటే ఒకట్రెండు రోజులు వేచిచూడాల్సిందే.

# అధికారమిస్తే అస్థిత్వాన్ని దెబ్బతీస్తారా?

-మొదటిపేజీ తరువాయి

మారుస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ తలుచుకుంటే రాజీవ్, ఇందిరా గాంధీ విగ్రహాలు ఉండేవా? అని ప్రశ్నించారు. ఇలాంటి సంస్కృతికి సీఎం ఫుల్ స్టాప్ పెట్టకుంటే జరగబోయేది అదేనని హెచ్చరించారు.

చేతి గుర్తుకు ఓటేస్తే చేతగానీ ముఖ్యమంత్రిని తెలంగాణపై రుద్దారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ వల్ల అన్నదాతల నుంచి ఆడబిడ్డల దాకా ప్రతివర్గం అరిగోస పడుతోందని అన్నారు. ప్రగతి పథంలో పరుగులు పెట్టిన రాష్ట్రం అధోగతి పాలవుతుంటే తెలంగాణ వైపు కన్నెత్తి చూడని మీ తీరును చూసి నాలుగు కోట్ల ప్రజలు నిత్యం రగిలిపోతున్నారని మండిపడ్డారు. సీఎం ఢిల్లీకి పంపించే మూటలపై మీకున్న శ్రద్ధ.. ప్రజలకు మీరిచ్చిన మాటలపై శ్రద్ధ లేదా అని ప్రశ్నించారు. ఈ మేరకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు.

కాంగ్రెస్ ఏడాది పాలనలో ఏ పేజి తిప్పి చూసినా.. మోసం మీ నైజం.. అవినీతి మీ ఎజెండా, నియంతృత్వం మీ విధానమని అడుగడుగునా తేల్చి చెప్పారని కేటీఆర్ అన్నారు. మనసులో విషం తప్ప మెదడులో విషయం లేసి సీఎం చేతిలో తెలంగాణ బతుకు ఛిద్రమవుతుంటే ప్రేక్షక పాత్రే వహిస్తారా అని మండిపడ్డారు. ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే అరెస్టులు అన్నట్లుగా సాగుతున్న మీ పాలన తీరు ఎమర్జెన్సీ రోజులను తలపిస్తోందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా నిర్బంధం, సకల రంగాల్లో సంక్షోభమేనని ఈ ఏడాది పాలన రుజువు చేసిందని విమర్శించారు. గత పదేళ్లలో తాము తెలంగాణ పునర్నిర్మాణంపైనే దృష్టి పెట్టాం తప్ప.. పనికిమాలిన ఆలోచనలు చేయలేదని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీని, రాజీవ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు పేర్లు మార్చలేదు, ఇందిరాగాంధీ విగ్రహాల జోలికి వెళ్లలేదు. కానీ మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అస్తిత్వ ఆనవాళ్లను చెరిపేసే దారుణ కుట్రకు తెరలేపాడని మండిపడ్డారు. సీఎం రేవంత్ చేసిన ఈ నీచమైన, కుటిల చర్యలకు ప్రతిస్పందనగా భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ గుర్తులు తెలంగాణలో చెరగడం ఖాయం అని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు..

రాహుల్ గాంధీకి కేటీఆర్ రాసిన లేఖ..

గౌరవనీయులైన రాహుల్ గాంధీ గారు..

సరిగ్గా ఏడాది క్రితం కొలువుదీరిన మీ కాంగ్రెస్ సర్కారు తెలంగాణను ఆగం చేయడమే కాకుండా తెలంగాణ అస్థిత్వాన్ని కూడా దెబ్బతీస్తోంది. చేతకాని, మతిలేని ముఖ్యమంత్రిని తెలంగాణ నెత్తిన రుద్ది మీరు చేతులు దులుపుకోవడంతో అన్నదాతల నుంచి ఆడబిడ్డల దాకా ప్రతివర్గం అరిగోస పడుతోంది. వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక వర్గం దాకా సంక్షోభంలో కూరుకుపోతోంది. ఎన్నికల టైంలో మీరు ఊరురా తిరిగి ఊదరగొట్టిన గ్యారెంటీలన్నీ గారడీలేనని మీ ఏడాది పాలన చూస్తే అర్థమైపోయింది. మీరు చేసిన డిక్లరేషన్ల పట్ల మీకే డెడికేషన్ లేదని అక్షరాలా రుజువైపోయింది. మేనిఫెస్టోలో మీరిచ్చిన 420 హామీలు.. కాంగ్రెస్ చీటింగ్ చాప్టర్ లో భాగమేనని తెలంగాణ సమాజానికి తెలిసిపోయింది. గాలి మోటర్లో వచ్చి గాలిమాటలు చెప్పి ఏడాదిపాటు పత్తా లేకుండా పోయిన మీకు, మీ పార్టీకి తెలంగాణ పట్ల రవ్వంత కూడా బాధ్యత లేదని తేలిపోయింది. ప్రగతి పథంలో పరుగులు పెట్టిన రాష్ట్రం అధోగతి పాలవుతుంటే తెలంగాణ వైపు కనీసం కన్నెత్తి చూడని మీ తీరును చూసి నాలుగు కోట్ల ప్రజలు నిత్యం రగిలిపోతున్నారు. సీఎం ఢిల్లీకి పంపే మూటలపై మీకున్న శ్రద్ధ, మీరు ప్రజలకు మీరిచ్చిన మాటపై లేకపోవడం నయవంచన, ద్రోహం కాక మరేంటి.

ఏడాది పాలనలో ఏ పేజీ తిప్పి చూసినా.. మోసం మీ నైజం.. అవినీతి మీ ఎజెండా, నియంతృత్వం మీ విధానమని అడుగడుగునా తేల్చిచెప్పారు. మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం చేతిలో తెలంగాణ బతుకుచిత్రం ఛిద్రమవుతుంటే మీరు ప్రేక్షకపాత్రకే పరిమితమైన వ్యవహారంపై ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకూ ప్రజాగ్రహం వెల్లువెత్తుతోంది.

దేశానికే వెన్నుముక అయిన రైతన్నకు వెన్నుపోటు పొడిచిన దుర్మార్గపు పాలన మీది. కాంగ్రెస్ కు అధికారమిస్తే ఏక కాలంలో రైతులందరికీ డిసెంబర్ 9న 2 లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాట నీటిమూటే అయ్యింది. రుణమాఫీకి రూ.49,500 కోట్లు అవసరమైతే తూతూమంత్రంగా చేసి చేతులు దులుపుకున్నారు. అది కూడా నాలుగు విడతలుగా ఊరించి ఊరించి ఉసూరుమనిపించడంతో.. ఇప్పటికే దాదాపు 620 మంది రైతులు తెలంగాణలో ఆత్మహత్యలు చేసుకున్నారు. అయినప్పటికీ ముఖ్యమంత్రిలో చలనం లేదు.. కాంగ్రెస్ సర్కారులో కనీస మానవత్వం లేదు.

బీఆర్ఎస్ హయాంలో అప్రతిహతంగా కొనసాగిన పెట్టుబడి సాయానికి కాంగ్రెస్ రాగానే బ్రేకులు వేశారు. బీఆర్ఎస్ సిద్ధం చేసిన రైతుబంధు నిధులను ఒకసారి విడుదల చేశారే తప్ప.. ఏడాదైనా మీరు చెప్పిన రైతుభరోసాను అసలు మొదలే పెట్టలేదు. వానాకాలం సీజన్ లో పెట్టుబడి సాయాన్ని మొత్తానికే ఎగ్గొట్టి రైతాంగాన్ని నిలువునా ముంచారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, కౌలు రైతులకు కూడా రైతుభరోసా కింద 15 వేలు, రైతు కూలీలకు 12 వేల చొప్పున ఇస్తామన్న హామీకి ఏడాదైనా అతీ గతీ లేదు. ఎన్నికల ప్రచారంలో వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని నమ్మబలికి, తీరా గద్దెనెక్కాక సన్న వడ్లకు మాత్రమే అని సన్నాయి నొక్కులు నొక్కిన మీ సన్నాసి ప్రభుత్వ నిజస్వరూపాన్ని రైతులు అర్థం చేసుకున్నారు. కాంగ్రెస్ ను నమ్మితే రైతుకు గోస తప్ప భరోసా లేదని తొలి ఏడాది పాలనలోనే తేల్చి చెప్పారు. బోనస్ మాట దేవుడెరుగు కనీసం పంట కొనుగోలు కేంద్రాలు, మద్దతు ధర లేక "సాగు" మళ్లీ సంక్షోభంలో కూరుకుపోయింది. విత్తనాలు, ఎరువుల కోసం మళ్లీ క్యూలైన్లో చెప్పులు, పాసు పుస్తకాలు పెట్టే దుస్థితి తెచ్చిన కాంగ్రెస్ సర్కారును చూసి అన్నదాతలు అసహ్యించుకుంటున్నారు.

అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే జాబ్ క్యాలెండర్ వేసి.. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మీరిచ్చిన హామీ గంగలో కలిసిపోయింది. ఈ ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక భర్తీ చేసిన ఉద్యోగాలు కేవలం 12,527 మాత్రమే. అంటే తెలంగాణ యువతకు మీ కాంగ్రెస్ ప్రభుత్వం అక్షరాలా 1,87,473 ఉద్యోగాలు బాకీ ఉందనే విషయాన్ని తెలంగాణ యువత మరిచిపోలేదు. యువతకు ఇస్తామన్న 10 లక్షల వడ్డీ లేని రుణాలు ఏమయ్యాయని తెలంగాణ సమాజం మిమ్మల్ని సూటిగా ప్రశ్నిస్తోంది. ఇక అశోక్ నగర్ లో నిరుద్యోగులతో ఫోటోలకు ఫోజులుకొట్టి అడ్రస్ లేకుండా పోయిన మీరు కూడా కాంగ్రెస్ చేసిన మోసంలో భాగస్వాములేనని యువత బలంగా నమ్ముతోంది.

ఎన్నికల ప్రచారంలో ఆడబిడ్డలకు అరచేతిలో వైకుంఠం చూపించి నిలువునా మోసం చేశారు. అరకొరగా నడిచిన ఫ్రీ బస్సు స్కీమ్ తప్ప మహిళలకు ఒరిగిన ప్రయోజనం ఒక్కటీ లేదు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ .2500 హామీకి 365 రోజులు గడిచినా మోక్షం లేదు. నయా పైసా ఇచ్చే దిక్కులేదు కానీ.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని మీ ఢిల్లీ పార్టీ చేసిన ప్రకటనలోని డొల్లతనాన్ని తెలంగాణ ఆడబిడ్డలు పసిగట్టేశారు. కల్యాణలక్ష్మి పథకానికి తోడు తులం బంగారం ఇస్తామని మభ్యపెట్టి.. చివరికి అసలు పథకానికి కూడా ఎసరు పెట్టిన దగుల్బాజీ పాలన మీది. ఏడాది కాలంగా కల్యాణలక్ష్మి సాయం అందని పేద తల్లిదండ్రులు కాంగ్రెస్ కు శాపనార్థాలు పెడుతున్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఇచ్చే పెన్షన్లను 4 వేలకు పెంచుతామని, దివ్యాంగుల పింఛన్ ను 6 వేలు చేస్తామని ఇచ్చిన హామీ ఏడాదైనా అమలు చేయకపోవడం కాంగ్రెస్ పార్టీ దగాకోరు విధానాలకు నిదర్శనం. ఇచ్చే పింఛన్లలో కూడా రెండు నెలలు ఎగ్గొట్టి నిరుపేదల నోటికాడి బుక్కను లాగేసుకున్న కాంగ్రెస్ సర్కారుకు వారి పాపం తగలక మానదు.

## దెబ్బకు దిగొచ్చిన కాంట్రాక్టర్లు..

**హైదరాబాద్ :** కేసీఆర్ వల్ల కాలేదు.. అలా చూస్తూ ఉండిపోయాడు.. రేవంత్ హెచ్చరించాడు.. దెబ్బకు దారికొచ్చారు..ఫలితంగా ఈ మార్గం మీదుగా ప్రయాణాలు సాగించే నగరవాసులు నరకం చూడడం.. వీటి గుంతల్లో పడి గాయపడడం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఇన్నాళ్ల తర్వాత పనులు మొదలు కావడంతో ఈ ప్రాంత ప్రజలకు కాస్త ఉపశమనం లభించింది.దేశం మొత్తం అభివృద్ధి చెందుతోంది అంటాడు మోడీ. మా పరిపాలన కాలంలో నిర్మాణరంగం కొత్త పుంతలు తొక్కింది అంటాడు నితిన్ గడ్కరీ.. తెలంగాణకు మేం వేల కోట్లు ఇచ్చాం తెలుసా అంటాడు కిషన్ రెడ్డి. వాళ్ల మొహాలు తెల్ల మొహాలు వేసుకునేలాగా ఆ పనులు ఆరు సంవత్సరాలుగా ఎక్కడికక్కడే ఆగిపోయాయి. కెసిఆర్ ఒక్కరోజు కూడా పట్టించుకోలేదు. ఏదో తన నమస్తే తెలంగాణలో కేంద్రాన్ని విమర్శించే సమయం వచ్చినప్పుడు రాసుకుంటూ పోయాడు.ఆ పనులు ముమ్మాటికీ తలవంపులే. ప్రజల ముందు తలవంచుకునే తార్కాణాలే. పైగా ఆ పనులను అప్పగించిన కంపెనీ దివాలా తీసింది. అయినప్పటికీ మన రాజకీయ నాయకులు ఉపేక్షించారు.. నిశ్శబ్దాన్ని ప్రదర్శించారు. చివరికి ఇన్నాళ్లకు కదలిక వచ్చింది. రేవంత్ రెడ్డి చర్నాకోల్ అందుకుని కొట్టేసరికి ఒక్కసారిగా కదలిక వచ్చింది. అఫ్కోర్స్ రాజకీయాలు వేరు, రాజకీయ లక్ష్యాలు వేరు.. అభివృద్ధి అనే మాట వచ్చేసరికి కచ్చితంగా నాయకుడికి ఒక దిశ అంటూ ఉండాలి. ఒక దశలో సాగుతూ ఉండాలి.. గుడ్ ఈ విషయంలో రేవంత్ రెడ్డిని అభినందించాల్సిందే. ఎటోచ్చి ఇది కిషన్ రెడ్డి రాజకీయ జీవితానికి ఇబ్బంది కలిగించే పరిణామం. అయితే దీని వెనుక ఏముందో తెలియదు గానీ.. ఒక ముక్కలో చెప్పాలంటే ఇది పోలవరం ప్రాజెక్టుకు తాత.. నమ్మి ఓట్లు వేసినందుకు జనం అనుభవిస్తున్న ఖర్మ.. అందుకు నిదర్శనమే ఉప్పల్ ? నారపల్లి ఫ్లైఓవర్ పనులు. సరిగా ఆరు సంవత్సరాల క్రితం ఫ్లై ఓవర్ నిర్మించాలని భావించారు. నాడు కేంద్రమంత్రి నితిన్ గడ్కరి, ఇతర నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ పని కేంద్రం, రాష్ట్ర పరిధిలోది కాబట్టి.. కాంట్రాక్టులు కూడా ఉభయులకు అనుకూలమైన కంపెనీకి ఇచ్చేలాగా ఒప్పందాలు జరిగాయి. గాయత్రి కంపెనీ కాంట్రాక్టు పనులు దక్కించుకుంది. పనులు ప్రారంభించింది. అవి నత్త నడకను సరిపోలాయి. ఆరు సంవత్సరాల్లో 44 శాతం మాత్రమే పనులు పూర్తి చేసింది ఆ కంపెనీ.. 2018 లో 600 కోట్లతో ఈ పనులను అప్పుడు ప్రారంభించారు. పిల్లలు మాత్రమే పూర్తి చేశారు. మొత్తం 147 స్లాబులు వేయాల్సి ఉంది. ఇప్పటివరకు 37 మాత్రమే పూర్తి చేశారు. ఈ ఫ్లైఓవర్ పూర్తికాకపోవడంతో ప్రజలు నరకం చూస్తున్నారు. ఈ అసంపూర్తి పనులపై భారత రాష్ట్ర సమితి కేంద్రంపై యుద్ధం చేస్తున్నప్పుడు మాత్రమే ప్రస్తావించేది. ఆ తర్వాత సైలెంట్ అయిపోయేది. ఆ పార్టీ సోషల్ మీడియా విభాగం అప్పుడప్పుడు అలా టచ్ చేసి వదిలేది. ఒక్కరోజు కూడా ఈ పనులపై కేంద్రాన్ని అడగలేదు. నిలదీయలేదు. ఇక తెలంగాణలో ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్, ధర్మపురి అరవింద్, సోయం బాపూరావు వంటి వాళ్లు ఒకరోజు కూడా దీనిపై రివ్యూ చేసింది లేదు. జనం బాధలను దృష్టిలో పెట్టుకొని ఈ ఫ్లైఓవర్ కు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా రంగంలోకి దిగాల్సి వచ్చింది. దివాలాలో ఉన్న గాయత్రి కంపెనీకి అధికారుల ద్వారా హెచ్చరికలు పంపించారు. పనులు ప్రారంభించక పోతే బ్లాక్ లిస్టులో పెడతామని హెచ్చరించారు. ఫలితంగా ఆ కంపెనీ దిగివచ్చింది. పనులు ప్రారంభించింద. రోడ్లు భవనాల శాఖ పరిధిలోని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు కూడా చేశారు. పనులు నారపల్లి ప్రాంతంలోని సిపిఆర్ఐ దగ్గర మొదలయ్యాయి. ఈ రోడ్డు మీదిగానే ట్రాఫిక్ అనుమతిస్తున్నారు. ఫ్లై ఓవర్ పనులు మొదలుపెట్టారు.. త్వరలోనే ర్యాంపు నిర్మాణం చేసి.. పిల్లర్ల పనులు కూడా చేపడుతారని తెలుస్తోంది.హైదరాబాద్ ? యాదాద్రి ప్రాంతంలో రద్దీ విపరీతంగా ఉంటుంది. అందువల్ల దీనిని తగ్గించడానికి ఉప్పల్ నారపల్లి ఫ్లైఓవర్ నిర్మాణాన్ని అప్పట్లో ప్రతిపాదించారు. ఆరు వర్షల్లో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాన్ని చేపట్టాలని భావించారు. ఉప్పల్ రింగ్ రోడ్ నుంచి మేడిపల్లి, నాచారం, పీర్జాదిగూడ వరకు ఏకంగా 7 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఈ ఫ్లైఓవర్ నిర్మిస్తారు. దీనికోసం 600 కోట్లు ఖర్చు అవుతుందని నాటి రోజుల్లో అంచనా వేశారు. ప్రభుత్వం విధించిన నాటి నిబంధనల ప్రకారం 2020 జూలైలోనే దీనిని పూర్తి చేయాలి. అయితే ఈ పనులు దక్కించుకున్న కంపెనీ దివాలా తీయడంతో ఎక్కడికక్కడే నిర్మాణం ఆగిపోయింది. ఆరు సంవత్సరాలుగా పిల్లర్లు అలంకార ప్రయంగా మిగిలిపోయాయి. ఫలితంగా ఈ మార్గం మీదుగా ప్రయాణాలు సాగించే నగరవాసులు నరకం చూడడం.. వీటి గుంతల్లో పడి గాయపడడం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఇన్నాళ్ల తర్వాత పనులు మొదలు కావడంతో ఈ ప్రాంత ప్రజలకు కాస్త ఉపశమనం లభించింది. అయితే పనులు డెడ్ లైన్ లోపు జరుగుతాయా.. మళ్లీ ఆగుతాయా.. అనేది తేలాల్సి ఉంది.

## బీజేపీ ఆపరేషన్

-మొదటిపేజీ తరువాయి

రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ సామాజిక సమీకరణాలు కీలకం కావటంతో..ఆచి తూచి నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా బీజేపీ నుంచి బీసీ నేత ఆర్ క్రిష్ణయ్యకు రాజ్యసభ సీటు ఇవ్వటం వెనుక భారీ వ్యూహం కనిపిస్తోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ ఎస్సీ వర్గీకరణ ..బీసీ ముఖ్యమంత్రి నినాదంతో బీజేపీ ఓటింగ్ శాతం..సీట్లు పెంచుకుంది. తెలుగు రాష్ట్రాల పై గురి దీంతో, తెలుగు రాష్ట్రాల్లో బీసీ ఓటింగ్ పైన పట్టు సాధించేందుకు క్రిష్ణయ్య కు రాజ్యసభ సీటు కేటాయించినట్లు స్పష్టం అవుతోంది. తెలంగాణలో కొత్తగా బీజేపీ అధ్యక్షుడిగానూ బీసీ నేతకే అవకాశం ఇవ్వనున్నట్లు ఢిల్లీ వర్గాల సమాచారం. తెలంగాణలో ఇప్పటికే బీజేపీ నుంచి పలువురు బీసీ నేతలు ఎంపీలుగా ఉన్నారు. ఓబీసీ విభాగం అధ్యక్ష బాధ్యతలు తెలంగాణ నేతకే అప్పగిం చారు. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణలో బలం చాటాలనే లక్ష్యంతో బీజేపీ అడుగులు వేస్తోంది. ఇటు ఏపీలో టీడీపీ – జనసేన మద్దతు తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో.. హైదరాబాద్ లోనూ ఆ రెండు పార్టీల మద్దతు కలిసి వస్తుందని అంచనా వేస్తోంది. పొత్తులు – బలోపేతం ఇందు కోసం గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో ఏపీలోని మూడు పార్టీల కూటమి కలిసి పోటీ చేసే అవకాశం కనిపిస్తోంది. మూడో సారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత మోదీ ప్రభుత్వం తెలుగు రాష్ట్రాలకు ప్రత్యేకించి ఏపీ విషయంలో సానుకూలంగా స్పందిస్తోంది. ఏపీలో టీడీపీ, జనసేన పొత్తు కారణంగా ఆ రెండు పార్టీలకు మద్దతుగా నిలుస్తున్న రెండు ప్రధాన సామాజిక వర్గాల మద్దతు పరోక్షంగా ఉండటంతో.. ఇప్పుడు బీసీ వర్గాల పైన గురి పెట్టింది. అందులో భాగంగా ఏపీకి సైతం బీసీ వర్గానికి చెందిన నేతనే ఏపీ బీజేపీ పగ్గాలు అప్పగిస్తారని సమాచారం. భవిష్యత్ రాజకీయాల్లో పొత్తులో ఉంటూనే.. సొంతంగా ఎదగటం పైన బీజేపీ ఫోకస్ చేసింది. ఈ క్రమంలో రానున్న రోజుల్లో మరిన్ని ఆసక్తికర నిర్ణయాలు ఉండే అవకాశం కనిపిస్తోంది.

## 'తెలంగాణ' హామీని కాంగ్రెస్ నిలబెట్టుకోలేకపోవడం వల్లే కేసీఆర్ ఉద్యమించారు: హరీశ్ రావు

**2009 లోపు తెలంగాణ ఇచ్చి ఉంటే కేసీఆర్ ఉద్యమం చేసి ఉండేవారు కాదన్న హరీశ్ రావు**

**2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ అధికారంలో ఉందన్న హరీశ్ రావు**

**నవంబర్ 29న కేసీఆర్ దీక్ష చేస్తేనే డిసెంబర్ 9 ప్రకటన వచ్చిందన్న మాజీ మంత్రి**

తెలంగాణ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ 2004లో తమతో పొత్తు పెట్టుకుందని, కానీ హామీని నెరవేర్చకపోవడం వల్లే కేసీఆర్ ఉద్యమించాల్సి వచ్చిందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. 2009లోపు తెలంగాణ రాష్ట్రం ఇచ్చి ఉంటే కేసీఆర్ ఉద్యమం చేసేవారు కాదన్నారు. సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 2004 నుంచి 2014 వరకు రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉందని గుర్తు చేశారు. కాంగ్రెస్ తెలంగాణ ఇస్తామన్న హామీని నెరవేర్చకపోవడంతో కేసీఆర్ నిరాహార దీక్షకు దిగారన్నారు. 2009 నవంబర్ 29న కేసీఆర్ దీక్ష చేయకుంటే కనుక డిసెంబర్ 9వ తేదీ నాటి ప్రకటనే ఉండేది కాదన్నారు. సోనియాగాంధీ దయతలిచి తెలంగాణ ఇచ్చారని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎవరి భిక్ష వల్లనో తెలంగాణ రాలేదని... కేసీఆర్, తెలంగాణ ప్రజల పోరాటం వల్ల వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్పుడు ఏనాడైనా ఉద్యమంలో పాల్గొన్నాడా? అని ప్రశ్నించారు. తెలంగాణ కోసం ఎమ్మెల్యేలు, ఎంపీలు రాజీనామా చేయాలని నాడు జేఏసీ చైర్మన్ పిలుపునిస్తే రేవంత్ రెడ్డి చేయలేదని విమర్శించారు. ఉద్యమంలో పాల్గొనని రేవంత్ రెడ్డి ఇప్పుడు తెలంగాణ చరిత్రను మార్చాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఢిల్లీ కేంద్రంగా రేవంత్ మంత్రాంగం!

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రానికి మద్దతు కోరుతూ ఇప్పటికే రేవంత్ పలు అంశాల పైన కేంద్రాన్ని కలిసారు. తాజా పర్యటనలో మరోసారి రాష్ట్రంలో కొత్త ప్రాజెక్టుల అనుమతులు.. ఆర్థిక పరమైన అంశాల పైన చర్చించనున్నారు. హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టుకు అనుమతుల పైన రేవంత్ చర్చిస్తారని సమాచారం. ఇప్పటికే పలువురు కేంద్ర మంత్రుల అపాయింట్ మెంట్ రేవంత్ కోరారు. వారితో వరుసగా సమావేశాలు జరగనున్నాయి. హామీల అమలు ఈ పర్యటనలోనే రేవంత్ పార్టీ ముఖ్య నాయకత్వంతో చర్చలు చేయనున్నారు. ఏడాది కాలంగా రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ పైన చర్చ జరుగుతోంది. రేవంత్ ఢిల్లీ వెళ్లిన ప్రతీ సందర్భంలో ఈ అంశం చర్చకు వస్తోంది. కాగా, రేవంత్ ఈ అంశం పైన ఆచి తూచి స్పందిస్తున్నారు. త్వరలో రాష్ట్రంలో పంచాయితీ ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే రుణమాఫీ చేసిన రేవంత్ ప్రభుత్వం.. జనవరిలో సంక్రాంతి తరువాత రైతుభరోసా చెల్లించేలా ఆర్థిక వనరులను సమీకరించుకుంటోంది. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో రైతుభరోసా అమలు అర్హతల పైన ప్రభుత్వం కీలక ప్రకటన చేయనుంది. సంక్రాంతి తరువాత రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తామని ఇప్పటికే రేవంత్ స్పష్టత ఇచ్చారు.

హైకమాండ్ తో చర్చలు ఇక, రాజకీయ నియామకాల పైన రేవంత్ పార్టీ నాయకత్వంతో చర్చించనున్నారు. నామినేటెడ్ పోస్టుల భర్తీ పై కాంగ్రెస్ అధిష్ఠానంతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడనున్నారు. క్యాబినెట్ విస్తరణపై ఆశావహులు ఇప్పటికే ఎదురు చూస్తున్నారు. ఈ నెల 16న తిరిగి తెలంగాణ అసెంబ్లీ సమావేశా లు ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో పాలనా పరంగా తీసుకొచ్చే కీలక మార్పులతో పాటుగా హైడ్రా అంశం పైన సభలో చర్చించనున్నారు. దీంతో పాటుగా రెవిన్యూ చట్టాల పైన నిర్ణయం తీసుకోనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం అవుతున్న వేళ రేవంత్ తన ఢిల్లీ పర్యటనలో పార్టీ ముఖ్య నేతలతో మంత్రాంగం ఆసక్తి కరంగా మారుతోంది.

## ముహూర్తం... కుదిరినట్టేనా

**మెదక్ :** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరలోనే జనంలోకి వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. అయితే ఆయన ముందుగా డిసెంబరు 9వ తేదీ నుంచి జరగనున్న తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారా? లేదా? అన్నది మాత్రం సందేహంగా మారింది. కేసీఆర్ కొత్త ప్రభుత్వానికి ఏడాది గడువు ఇవ్వాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావడంతో ఇక అసెంబ్లీ సమావేశాలకు హాజరై కేసీఆర్ రాజకీయాల్లో రీ ఎంట్రీ ఇస్తారా? లేదా? అన్నది గులాబీ పార్టీలో ఆసక్తికరంగా మారింది. అసెంబ్లీ సమావేశాలకు రావాలంటూ కాంగ్రెస్ నేతలు ఛాలెంజ్ ల మీద ఛాలెంజ్ లు విసురుతున్న నేపథ్యంలో ఆయన సభకు వచ్చి తన ప్రసంగాలతో అధికార పార్టీని ఇరుకున పెట్టే అవకాశాలు లేకపోలేదని గులాబీ పార్టీ వర్గాలు తెలిపాయి. సంక్రాంతి తర్వాత జనంలోకి వచ్చి ప్రభుత్వ నిర్ణయాలకు, ఇచ్చిన హామీలు అమలు చేయనందుకు నిరసనగా పర్యటనలు చేస్తారంటున్నారు.2023 ఎన్నికల ఫలితాలు వస్తుండగానే నేరుగా కారులో ఎర్రవెల్లిలోని ఫాం హౌస్ కు వెళ్లిపోయిన కేసీఆర్ ఇక పెద్దగా ఎక్కడా కనిపించలేదు. తర్వాత బాత్ రూంలో జారిపడి కాలు తుంటె విరగడంతో కొంత కాలం విశ్రాంతి తీసుకున్నారు. తర్వాత కుమార్తె కవిత జైలుకెళ్లడంతో ఇక ఆయన బయటకు రాలేదు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ప్రచారానికి వచ్చినప్పటికీ జీరో రిజల్ట్ రావడంతో ఆ ఎన్నికల ఫలితాల తర్వాత అస్సలు బయటకు రావడం లేదు. పార్టీ నుంచి ముఖ్యమైన నేతలు వెళ్లిపోతున్నా పట్టించుకోవడం లేదు. పెద్దగా ఆయన సీరియస్ గా తీసుకోలేదు. ఇది రాజకీయాల్లో సాధారణమేనని భావించినట్లున్నారు. అందుకే నేతలు వెళ్లిపోకుండా ఎలాంటి హడావిడి చేయలేదు. ఆయనకు రాజకీయాలు కొత్త కాదు. ఎటు పవర్ ఉంటే అటు వైపు వెళ్లేవారు ఎక్కువ మంది ఉంటారన్నది ఆయనకు తెలుసు. అయితే తాను బలంగా నమ్మిన వారు వెళ్లిపోవడాన్ని మాత్రం ఒకింత కేసీఆర్ జీర్ణించుకోలేకపోయారంటున్నారు ముఖ్యంగా కె. కేశవరావు, పోచారం శ్రీనివాసరెడ్డి వంటి నేతలు పార్టీని వీడినప్పుడు కేసీఆర్ ఒకింత బాధపడ్డారని, మిగిలిన వాళ్ల విషయంలో పెద్దగా రెస్పాండ్ కాలేదని గులాబీ పార్టీ నేతలు చెబుతారు. అయినా సరే వారిని ఆగాలని కేసీఆర్ కోరలేదు. పార్టీ బాధ్యతలను కూడా పూర్తిగా కుమారుడు కేటీఆర్ కు అప్పగించారు. ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయం చేసుకుంటూ కాలక్షేపం చేస్తున్నారు. ఎవరైనా నేతలు కలవాలనుకుంటే కేసీఆర్ తో మాట్లాడాలనుకుంటే ఫాం హౌస్ కు వెళ్లాల్సిందే. అక్కడి నుంచి పిలుపు వస్తే తప్ప నేతలు వెళ్లే అవకాశం లేదు. అందుకే నేతలకు కూడా ఆయన దూరంగా ఉన్నారు. ఆయన అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో మహబూబ్ నగర్ లోనే ఈ విషయం చెప్పారు. తనను ఓడించినా ఒరిగేదేమీ లేదని, తాను ఫామ్ హౌస్ లో వ్యవసాయం చేసుకుంటానని చెప్పిన కేసీఆర్ అదే మాటకు కట్టుబడి అలాగే ఉంటూ వస్తున్నారు. జిల్లాల పర్యటనలకు కూడా రావడం లేదు. పార్టీ ముఖ్యమైన కార్యక్రమాలను కూడా పట్టించుకోవడం లేదు.

# సంపాదకీయం

## ఇన్సూరెన్స్ చట్ట సవరణలు ఎవరి కోసం?

ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను(ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్స్ లేదా ఎఫ్‌డిఐ) 74శాతం నుంచి వంద శాతానికి పెంచ నున్న ప్రతిపాదనలపై ప్రజల నుండి అభిప్రాయాలు సేకరించేందుకు కేంద్ర ఆర్థికశాఖ ఆధ్వర్యం లోని డిపార్ట్మెంట్ అఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (డిఎఫ్ఎస్) ఆన్‌లైన్ ద్వారా కోరింది.ఈ నెల పదిలోపు తమ అభిప్రాయాల్ని వ్యక్తపరచాలని సూచించింది. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకోబడిన ప్రభుత్వం ఇలా కొన్ని అంశాలపై ప్రజాభిప్రాయాన్ని సేకరించే ప్రయత్నం చేస్తున్నట్టుగా ప్రకటించుకోవడం లేదా బహిర్గత పరచు కోవడంలోనే చిత్తశుద్ధి ప్రశ్నార్థకంగా మారింది. ఈదేశంలో ఆన్‌లైన్ ద్వారా ఆర్థికాంశాల పట్ల తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచే అవ కాశాలు, తమ అనుయాయుల నుండి తప్ప, చాలా తక్కువ. నిజంగా అలాంటి అభిప్రాయాలు స్వీకరించాలనుకుంటే ఇన్సూరెన్స్ రంగానికి సంబంధించిన ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు, ఏజెంట్లు, ఏజెంట్ల సంఘాలు, పాలసీదారులు, ఇతరత్రా మేధావుల నుంచి సేకరిస్తే ప్రయోజన కలిగే అవకాశమెక్కువ. అలా కాకుండా సామాన్య ప్రజానీకం నుండి అభిప్రాయ సేకరణకు ప్రయత్నిస్తే ఫలితం ఉండదు. నిరంతరం అందులోనే మునిగి తేలుతున్న ఉద్యోగులు ఏజెంట్ల అసోసియేషన్లతో తక్షణమే సంప్రదించడం అత్యావశ్యకం. నిజంగా ప్రజాభిప్రాయ సేకరణకు ప్రాధాన్యతనిచ్చే ప్రభుత్వాలే అయితే 1998లోనే దేశవ్యాప్తంగా ఒక కోటీ 65 లక్షల సంతకాలు ఇన్సూరెన్స్ రంగాన్ని ప్రయివేటు కంపెనీలకు అవకాశం ఇవ్వొద్దని అప్పటి లోక్‌సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి గారికి అందజేయడం జరిగింది. ఇతర అనేక సందర్భాలలోను ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు అవసరం లేదని, సదరు ఎఫ్‌డీఐలు ఏవిధంగా సర్విస్ సెంటర్లో ప్రధాన భూమిక పోషిస్తున్న ఇన్సూరెన్స్ రంగానికి నష్టం కలిగిస్తాయో కూడా ప్రభుత్వాలకు విడమర్చి చెప్పడం జరిగింది. ఇన్సూరెన్స్ రంగంలో ఎఫ్‌డీఐ పెంపుదలపై ఏర్పాటు చేసిన స్టాండింగ్ కమిటీ ముందు కూడా ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కామ్రేడ్ అమానుల్లా ఖాన్, కామ్రేడ్ కె వేణుగోపాల్ తమ వాదనలు వినిపించి ఒప్పించారు కూడా. ఇలా వ్యక్తీకరించబడిన ఏ సందర్భంలోనూ ప్రజాభిప్రాయానికి గానీ లేదా సంఘాల అభిప్రాయాలకు గానీ విలువ ఇవ్వకుండా, ఇప్పటి కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా ఇన్సూరెన్స్ రంగంలోకి ఎఫ్‌డీఐలను క్రమం తప్పకుండా పెంచుతూనే ఉంది. ఇప్పటికిప్పుడు ఉన్నఫలంగా ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా కొత్త కొత్త మార్పులకు శ్రీకారం చుట్టి తమ చేతికి రక్తం అంటుకోకుండా బయటపడాలన్న ఆలోచన చేస్తున్నది. 245 ప్రయివేటు కంపెనీలు చేస్తున్న మోసాలను అరికట్టి ప్రజలకు న్యాయమైన పద్ధతిలో ఇన్సూరెన్స్ అందిస్తూ ఉండాలన్న ప్రధాన ఆశయంతో1956లో ఇన్సూరెన్స్ రంగాన్ని జాతీయీకరిస్తూ జవహర్‌లాల్ నెహ్రూ ఆధ్వర్యంలో ఎల్ఐసి ఆఫ్ ఇండియా ఆవిర్భవించింది. చిన్నమొత్తాల పొదుపులను సేకరించి మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వానికి నిధులు సమకూర్చాలని, ఇన్సూరెన్స్‌ని ప్రతి మారుమూల ప్రాంతానికి చేరవేయాలనే నినాదంతో ముందుకొచ్చింది. అప్పటినుండి అప్రతిహతంగా సాగుతున్న ఇన్సూరెన్స్ రంగంపై ప్రయివేటు పెట్టుబడిదారుల కన్నుపడి నూతన ఆర్థిక విధానాలలో భాగంగా ఇన్సూరెన్స్ రంగంలోనికి ప్రయివేటు వ్యక్తులు కూడా ప్రవేశించే ప్రయత్నాలు ఊపందుకున్నాయి. 1995 వరకు ఆర్థిక శాఖ ఆధ్వర్యంలో నడిచే ఇన్సూరెన్స్ రంగాన్ని రెగ్యులేట్ చేయడం కోసం ఒక కొత్త రెగ్యులేటరీ బాడీ అవసరమని ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అథారిటీ ఐ.ఆర్.ఎ అనే ప్రతిపాదనను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకొచ్చింది. పార్లమెంట్‌లో ఈబిల్లును పాస్ చేయించడం కోసం నాటి ఆర్థిక మంత్రులు ఐకే గుజ్రాల్‌తో పాటు పి.చిదంబరం వేర్వేరు సందర్భల్లో విశ్వ ప్రయత్నాలు చేసి విఫలమయ్యారు. 1999లో అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోని వాజ్‌పేయి ప్రభుత్వం ఈ ఐఆర్ఎ అనే పదాన్ని ఐఆర్‌డిఎ (ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ)గా నామకరణం చేస్తూ పార్లమెంట్‌లో బిల్లును కాంగ్రెస్ పార్టీ సాయంతో ఆమోదింపజేసుకున్నది. ఈ బిల్లు పాస్ అయినప్పుడు ఇన్సూరెన్స్ రంగంలోకి ప్రయివేటు కంపెనీలు రావచ్చు అయితే 26శాతం మాత్రమే ఎఫ్‌డీఐలు ఉండాలన్న నిబంధన ఉంచారు. ఆశించిన మేర ప్రయివేటు కంపెనీలు నమోదు కాకపోవడంతో ఎఫ్‌డీఐని మరింత పెంచాలని తద్వారా ఫారిన్ కంపెనీస్ వస్తాయని చాలా ప్రయత్నాలు చేశారు. కానీ యూపీఎ (కాంగ్రెస్ ఆధ్వర్యంలో) వన్ ప్రభుత్వం ప్రభుత్వ రంగాలకు పెద్దపీట వేసే వామపక్ష పార్టీల మద్దతుతో ఉండటంతో అది సాధ్యపడలేదు. మళ్లీ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్డీయే ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత 2015లో ఎఫ్‌డీఐ 26 నుండి 49 శాతానికి పెంచారు. అయినప్పటికీ ఆశించిన ఫలితాలు రాలేదనే నెపంతో 2021లో దీనిని 74 శాతానికి తీసుకెళ్లారు. ఆ తర్వాత కూడా ఈ 25 ఏండ్ల కాలంలో అన్ని ప్రయివేటు కంపెనీలు కలిపి 25 సంఖ్యను కూడా చేరు కోలేకపోయాయి. అందుచేత ఇప్పుడు ఇన్సూరెన్స్ రంగంలో వందశాతం ఎఫ్‌డీఐలను పెంచడం ద్వారా పుట్టగొడుగుల్లా ప్రయివేటు కంపె నీలు వెలసి ఇన్సూరెన్స్ రంగాన్ని అభివృద్ధి పరచగలవన్న "గాలిలో మేడలు" వంటి ఆశావాహ దృక్పథాన్ని కేంద్రం కలగంటోంది. అనగా ఇక నుండి దేశీయ భాగస్వామ్యం కలిగిన కంపెనీ లేవీ ఇన్సూరెన్స్ రంగంలో ఉండకుండా విదేశీ కంపెనీలు తమ దుకాణాలను ఇక్కడ తెరవవచ్చు. ఇప్పటికే ఇన్సూరెన్స్ బ్రోకరేజీకి సంబంధించిన రంగంలో వందశాతం ఎఫ్‌డీఐలకు అనుమతి ఉన్నది. అయినప్పటికీ ఈ బ్రోకరేజీ వ్యవస్థల ఫలితాలు ఆశించిన మేర లేవు. వెరసి అర్థం చేసుకోవాల్సిందేమంటే భారత ప్రజానీకం ప్రయివేటు ఇన్సూరెన్స్ రంగం పట్ల అంతగా ఆసక్తి కనబరచడం లేదు. కారణమేమంటే దీర్ఘకాలిక పొదుపు పట్ల, మరణానంతరం లభించే కుటుంబానికి లభించే సొమ్ము పట్ల ప్రభుత్వ గ్యారంటీ కలిగిన ప్రభుత్వ రంగాన్ని ఎంచుకుంటున్నారని అర్థం. అయినప్పటికీ న్యూ మిలీనియల్‌గా పిలువబడే యువతను తప్పుదోవ పట్టించే వక్ర ప్రకటనల ద్వారా ప్రయివేటు రంగం కొంత మార్కెట్ వాటాను చేజిక్కించుకునే ప్రయత్నం చేస్తోంది. అయినా కూడా మిస్ సెల్లింగ్ అని మాల్‌ప్రాక్టీస్ అని అనేక సందర్భాల్లో ఐ ఆర్ డిఎఐ ప్రయివేటు కంపెనీలకు జరిమానాలు విధిస్తున్నట్లు కూడా బహిర్గతమవుతూనే ఉన్నాయి. గతంలో కూడా ఇన్సూరెన్స్ చట్టాల సమగ్ర పునర్ వ్యవస్థీకరణ పై ఇన్సూరెన్స్ చట్టాల సవరణ (అమెండ్‌మెంట్) బిల్ ప్రవేశపెడుతూ ప్రజాభిప్రాయాన్ని సేకరించాలని కేంద్రం తలపెట్టింది. ఇప్పుడు ప్రతిపాదిస్తున్న ఇన్సూరెన్స్ చట్టాల సవరణ బిల్లులో అనేక ప్రమాదకర ప్రస్తావనలు ఉన్నాయి. లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రారంభించాలంటే వంద కోట్ల కనీస మూలధనం అవసరం దాన్ని తగ్గించాలనే ప్రతిపాదన ఇందులో ఉన్నది. ఎల్ఐసి ఆఫ్ ఇండియా పూర్తి ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్నది కాబట్టి వంద కోట్ల రూపాయల మూలధనం అవసరం లేదని మొర పెట్టుకున్నా వినకుండా ఎల్ఐసీ ఆఫ్ ఇండియా నుండి వంద కోట్ల మూలధనాన్ని ఏర్పాటు చేయించింది. ఇప్పుడు ఇదే నిబంధనను కేవలం విదేశి కంపెనీలను సంతృప్తి పరచడం కోసం తొలగిస్తున్నది. ఇన్సూరెన్స్ కంపెనీలు సింగల్ రిజిస్ట్రేషన్‌తో లైఫ్, జనరల్ అండ్ హెల్త్ ఇన్సూరెన్స్ వ్యాపారం చేసుకోవచ్చు. ఈ కాంపోజిట్ లైసెన్స్‌తో అడ్వర్స్ (నష్ట దాయకమైనది) సెలక్షన్ జరగవచ్చనే ఆలోచనకు చరమ గీతం పాడుతున్నారు. ఇన్సూరెన్స్ ఏజెంట్లు లైఫ్ ఇన్సూరెన్స్, జనరల్ ఇన్సూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్ ఈ మూడు కంపెనీలకు ఒకే లైసెన్స్ తో పనిచేయవచ్చని మరో ప్రతిపాదన చేయబడింది. దీంతో ఏజెంట్లు వ్యవస్థ అస్తిత్వం ఒక సందిగ్ధావస్థలో పడే ప్రమాదం ఉంది. ఈ మార్పుతో పాటు ఇన్సూరెన్స్ సంస్థలు తమ ప్రధాన వీధి అయినటువంటి ఇన్సూరెన్స్‌తో కల్పనతో పాటు ఇతర ఇండెమినిటీ వ్యాపారాలు, ఆస్తిపాస్తుల అమ్మకాలు కొనుగోళ్లు వంటి ఇతర వ్యాపారాలు కూడా చేసుకునే అవకాశం కల్పించడం జరుగుతుందట. దీని ద్వారా ప్రధాన ధ్యేయం పక్కదారి పడుతోంది. భీమా "సుగమ్" పేరున "ఇన్సూరెన్స్ సొల్యూషన్స్ ఫ్రమ్ వన్ ప్లేస్" అనే ప్రతిపాదన ద్వారా ఇన్సూరెన్స్ మూలసూత్రాలైన "ఇన్సూరబిలిటీ ఇంటరెస్ట్, అడ్వర్స్ సెలక్షన్ అండ్ అట్మోస్ట్ గుడ్ ఫెయిత్" వంటివన్నీ కూడా ప్రమాదంలో పడనున్నాయి. ఇలాంటి సరళీకరించబడిన విధానాలు ప్రయివేట్ కంపెనీలకు తమ లాభాల కోసం ఎంతకైనా ఒడిగట్టే అవకాశాన్ని ఇస్తాయి. దీర్ఘకాలిక కాంట్రాక్టులకు ఆలవాలమైన ఇన్సూరెన్స్ రంగంలో ఇలాంటి సరళీకరణ విధానాలు ప్రమాదాలుగా పరిణమిస్తాయి.

# చార్లెస్ బ్రౌన్ ఎనలేని సేవ



పరదేశీయుడైనా, ఆంగ్ల భాష మాతృభాష అయినా, బహు భాషవేత్త అయి ఉండీ, ఈస్ట్ ఇండియా కంపెనీ ఉద్యోగిగా భారత దేశానికి వచ్చి, విధి నిర్వహణ కోసం తెలుగు భాష నేర్చుకుని, నాటికి కరడుగట్టి, మినుకు మినుకు మంటూ, ఆరి పోవడానికి సిద్దంగా ఉన్న తెలుగు భాష ఉద్ధరణకు బ్రౌన్ తీసుకున్న చొరవ ప్రశంసనీయం. ఆంగ్లేయులు పురాణాలను ప్రచురించడం, వ్యాఖ్యానాలు రాయించడం, తెలుగు నేర్చకోవడం కోసం వాచకాలు, వ్యాకరణ గ్రంథాలు రాయడం, ప్రచురించడం, సహస్రాధిక వేమన పద్యాలను వెలికితీసి ప్రచురించడం, పాఠశాలలు స్థాపించి, ఉచిత విద్య నేర్చుకునే అవకాశం కల్పించడం, ప్రాచీన గ్రంథాలను అర్థం చేసుకోవడానికి ఏకంగా నిఘంటువుని అందించడం ద్వారా తెలుగు భాషా, సాహిత్య వికాసానికి బ్రౌన్ అందించిన సేవ అమోఘం, అపూర్వం, అస మానం అనితర సాధ్యం.చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ (నవంబర్ 10, 1798 - డిసెంబర్ 12, 1884) తెలుగు సాహిత్యమునకు విశేష సేవ చేసిన ఆంగ్లేయుడు. తొలి తెలుగు శబ్దకోశమును ఆయనే పరిష్కరించి ప్రచురించాడు. బ్రౌన్ డిక్షనరీని ఇప్పటికి తెలుగులో ప్రామాణికంగా ఉపయోగిస్తారు. సి. పి. బ్రౌన్ 1798 నవంబర్ 10న కలకత్తాలో జన్మించాడు. ఈయన తండ్రి డేవిడ్ బ్రౌన్ పేరొందిన క్రైస్తవ విద్వాంసుడు. తండ్రి మరణించిన తరువాత బ్రౌను కుటుంబం ఇంగ్లండు వెళ్ళిపోయింది. తండ్రి ఇచ్చిన స్ఫూర్తితో సీపీ బ్రౌన్ గ్రీక్, లాటిన్, పారశీ, సంస్కృత భాషల్లో ఆరితేరాడు, బ్రౌను అక్కడే హిందూస్థానీ భాష నేర్చుకున్నాడు. తరువాత 1817 ఆగష్టు 4 న మద్రాసులో ఈస్ట్ ఇండియా కంపెనీలో ఉద్యోగంలో చేరాడు. ఉద్యోగ బాధ్యతల్లో భాగంగా మద్రాసులో కోదండ రామ పంతులు వద్ద తెలుగులో ప్రాథమిక జ్ఞానాన్ని సంపాదిం చాడు. 1820 ఆగస్టులో కడపలో డిప్యూటీ కలెక్టరుగా చేరాడు. ఉద్యోగరీత్యా అనేక ప్రాంతాల్లో పని చేసినపుడు తెలుగులో మాట్లాడడం తప్పనిసరి అయింది. అయితే తెలుగు నేర్చుకోడానికి సులభమైన, శాస్త్రీయమైన విధానం లేక పోవడం వలన, పండితులు తమ తమ స్వంత పద్ధతులలో బోధిస్తూ ఉండేవారు. తెలుగేతరులకు ఈ విధంగా తెలుగు నేర్చుకోవడం ఇబ్బందిగా ఉండేది. భాష నేర్చుకోవడం లోని ఇబ్బంది, బ్రౌనును తెలుగు భాషా పరిశోధనకై పురికొల్పింది. ప్రాచీన తెలుగు కావ్యాలను వెలికితీసి, ప్రజలందరికీ అర్థమ య్యేలా పరిష్కరించి, ప్రచురించడం, భాషకు ఓ వ్యాకరణం, ఓ నిఘంటువు, ఏర్పడడానికి దారితీసింది. మచిలీపట్నం, గుంటూరు, చిత్తూరు, తిరునెల్వేలి మొదలైన చోట్ల పనిచేసి, 1826లో మళ్ళీ కడపకు తిరిగి వచ్చి అక్కడే స్థిర నివాస మేర్పరచు కొన్నాడు.కడపలోను, మచిలీపట్నంలోను కూడా పాఠశాలలు పెట్టి ఉచితంగా చదువు చెప్పించాడు. విద్యార్థుల కు ఉచితంగా భోజన వసతి కూడా కల్పించాడు. 1834లో ఉద్యోగం నుండి తొలగించడంతో ఇంగ్లండు వెళ్ళిపోయి, తిరిగి 1837లో కంపెనీలో పర్షియను అనువాదకుడిగా భారత దేశానికి వచ్చాడు. 1827 నాటికే, బ్రౌన్ 'ఆంధ్ర గీర్వాణ ఛందము' అనే పుస్తకం రాసినప్పటికీ, ఆయనకి మం చి గుర్తింపు తెచ్చిన పుస్తకం 1829 నాటి 'వేమన శతకం'. అప్పటికి బ్రౌన్ అయిదేళ్లుగా వేమన సాహిత్యాన్ని అధ్యయనం చేస్తూ ఉన్నారు. ఇందులో దాదాపు 700 పద్యాలకు ఆంగ్లాను వాదాలతో పాటు విస్తృతమయిన పదకోశం కూడా సమకూర్చారు. మరో పదేళ్ల తర్వాత, 1164 పద్యాల వరకు విస్తరింపచేసి, తిరిగి 'వేమన శతకం' అచ్చువేశాడు. పదవీ విరమణ తరువాత 1854లో లండన్‌లో స్థిరపడి, 1865లో లండన్ యూనివర్సిటీలో తెలుగు ప్రొఫెసరుగా నియమితుడైనాడు. బ్రౌన్ కొలువులో తొలి తెలుగు కథకుడు తాతాచారి అనే పేరుతో ప్రాచుర్యం పొందిన నేలటూరు వేంకటాచలం. తాతాచారి చెప్పిన కథలను విన్న సి. పి. బ్రౌన్ అందులోంచి 24 కథలను, దానితోపాటు శ్రీకృష్ణమాచారి చెప్పిన రెండు కథలను కలిపి 1855లో పుస్తకంగా ముద్రించారు. 1916లో 'తాతాచారి కథలు ' గిడుగు వేంకట అప్పారావు సంపాదక త్వంలో ద్వితీయ ముద్రణ పొందాయి. 1951లో వావిళ్ల వారి తృతీయ ముద్రణ, 1974లో బంగోరె సంపాదకుడిగా చతుర్థ ముద్రణ పొందాయి. 1848లో చెన్నపట్నం వెళ్లి బ్రౌను కొలు వులో ఏడేళ్లు పల్నాటి వీర చరితం, వసు చరిత్ర మొదలైన గ్రంథా ల పరిష్కార కృషిలో ఆయనకు సాయపడ్డారు. తాతాచార్యులు కావ్య తర్క వ్యాకరణముల యందు ప్రవీణత గలవాడు. తాతాచారి కథలు నీతి బోధకాలే కాక, ఆనాటి సామాజిక స్థితికి దర్పణంగాను ఉన్నాయి. అందులోని శైలి శుద్ధ వ్యావహారికం అయిన కారణంగా పండిత శైలికి దూరంగా ఉందనే బ్రౌన్ ప్రశంసకు యోగ్యమైంది.బ్రౌన్ వేమన పద్యాలను వెలికితీసి ప్రచురించాడు. 1829లో 693 పద్యాలు, 1839లో 1164 పద్యాలు ప్రచురించాడు.1841లో "నలచరిత్ర"ను ప్రచురించాడు."ఆంధ్ర మహాభారతము", "శ్రీమద్భాగవతము" లను ప్రచురించాడు. తెలుగు నేర్చుకునే ఆంగ్లేయుల కొరకు వాచకాలు, వ్యాకరణ గ్రంథాలు రాసాడు. 1840లో వ్యాకరణాన్ని ప్రచురించాడు. లండన్‌లోని "ఇండియాహౌస్ లైబ్రరీ"లో పడి ఉన్న 2106 దక్షిణభారత భాషల గ్రంథాలను మద్రాసు తెప్పించాడు."హరిశ్చంద్రుని కష్టాలు" గౌరన మం త్రిచే వ్యాఖ్యానం వ్రాయించి 1842లో ప్రచురించాడు. 1844 లో "వసుచరిత్ర"', 1851లో "మనుచరిత్ర" ప్రచురించాడు. జూలూరి అప్పయ్య శాస్త్రి చేత వీటికి వ్యాఖ్యానాలు రాయిం చాడు. 1852లో "పలనాటి వీరచరిత్ర" ప్రచురించాడు. పందొమ్మిదో శతాబ్ది తొలి చివర్లో తాను తెలుగు సాహిత్యంలో కృషి మొదలుపెట్టే నాటికి నెలకొని వుండిన స్థితిగతులను గురించి బ్రౌన్ స్ఫుటమయిన మాటల్లో అభివర్ణించాడు. 'అప్ప టికి తెలుగు సాహిత్యం కొనప్రాణంతో కొట్టుకులా డుతోంది. 1825 నాటికి ప్రమిదలో దీపం కొడిగట్టి పోతోంది. తెలుగు సాహిత్యం దాదాపు అంతరించి పోతూ ఉండడం నా కళ్లబడింది. నేను 30 ఏళ్లు కృషి చేసి, దాన్ని పునఃప్రతిష్ట చేశాన'న్నాడు బ్రౌన్. తెలుగు భాషాభివృద్ధికి ఇతోధిక సేవలు అందించి, మరచిపోలేని కృషి సల్పిన బ్రౌన్ 1884 డిసెంబర్ 12 న తన స్వగృహము 22 కిల్డారే గార్డెన్స్, వెస్ట్‌బార్న్ గ్రోవ్, లండన్లో అవివాహితుని గానే బ్రౌన్ మరణించాడు. ఆయనను కెన్సెల్ గ్రీన్ శ్మశానంలో సమాధి చేశారు.

# సంస్కరణలకు ఆద్యుడు సుబ్రహ్మణ్య భారతి



కవిత్వంలో ప్రగతి శీలమైన, సంస్కరణాత్మకమైన ఆదర్శాన్ని వ్యక్తీకరించిన కవి సుబ్రహ్మణ్య భారతి. ఆధునిక తమిళ సాహిత్యానికి ఆయనను మార్గదర్శకునిగా భావిస్తారు. ప్రాచీన, సమకాలీన అంశాల మేలు కలయికగా నిలిచే కవిత్వ శైలి ఆయన సొంతం. ఆధునిక తమిళ సాహిత్యంలో ఆయన ఆలోచన, ఊహ, పద్యంలోని పటుత్వం కొత్తపుంతలు తొక్కాయి. వేలాది కవితలు... భారత జాతీయ గీతాలు, ప్రణయ గీతాలు, బాలల కవితలు, ప్రకృతి గీతాలు, తమిళ భాష గొప్పతనాన్ని ఉగ్గడించే కవితలు, భారత స్వాతంత్ర్య పోరాట ప్రముఖులైన తిలక్, గాంధీ, లజపతిరాయ్ వంటివారిని ప్రస్తుతించే కవితలు వంటి విస్తారమైన, విభిన్నమైన అంశాలను స్వీకరించి అద్భుతమైన రీతిలో రాశారు. శక్తి, కాళి, వినాయకుడు, సుబ్రహ్మణ్యుడు, శివుడు, కృష్ణుడు వంటి వారినే కాక ఇతర మతదేవతలైన అల్లా, ఏసు వంటివారిని కూడా ప్రస్తుతించారు. జాతీయ, సంస్కరణ నాయకులైన అరబిందో, బాలగంగాధర తిలక్, స్వామి వివేకానంద వంటివారి ప్రసంగాలను అనువదించారు. చిన్నస్వామి సుబ్రహ్మణ్య భారతి' (1882 డిసెంబరు 11 - 1921 సెప్టెంబరు 12) తమిళ రచయిత, కవి, పత్రికా సంపాదకుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. ఆధునిక తమిళ కవిత్వానికి మార్గదర్శిగానూ, "మహాకవి భారతి"గానూ సుప్రసిద్ధుడు, తమిళ సాహిత్య ప్రముఖుల్లో అత్యున్నత వ్యక్తిగా పేరొందారు. ఆయన అసంఖ్యాక రచనలు భారత స్వాతంత్ర ఉద్యమ కాలంలో దేశభక్తి, జాతీయత వంటి భావాలను వెలుగొందేలా చేశాయి. భారతి చిన్నసామి సుబ్రహ్మణ్య అయ్యర్, లక్ష్మీ అమ్మాళ్ దంపతులకు సుబ్బయ్యగా 11 డిసెంబర్ 1882 లో డిసెంబర్ 11న ఎట్టయపురం గ్రామంలో జన్మించారు. తిరునల్వేలిలోని ఎం.డి.టి. హిందూ కళాశాల అన్న స్థానిక ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. యుక్త వయసు నుంచి సంగీతం అభ్యసించడం, 11వ యేటనే కవితలల్లడం నేర్చారు. విద్యలకు అధిదేవత అయిన సరస్వతీ దేవి పేరిట "భారతి" అన్న బిరుదాన్ని ఆ సమయంలోనే ఆయన పొందారు. విశేషమైన పట్టుదల, కృషితో ఆయన 32 భాషలు (29 భారతీయ భాషలు, 3 విదేశీ భాషలు) నేర్చుకున్నారు. స్త్రీలు రాజకీయాల్లో భాగస్వాములు కావాలని ప్రబోధిస్తూ, ఉద్యమించిన వారిలో తొట్టతొలి సంస్కర్తగా భారతిని భావిస్తారు. భారతి స్త్రీల హక్కుల గురించి, వారి విద్య గురించి విస్తృత స్థాయిలో ఆలోచించారు. స్త్రీ పురుషులు ఇద్దరూ సమానులేనని భావిస్తే ప్రపంచం వైజ్ఞానికంగా, మేధాపరంగా సమున్నతంగా విలసిల్లుతుందని భారతి భావించారు. స్త్రీల హక్కులకు భంగం కలిగించేలా మాట్లాడిన శాస్త్రాలను, ఆచారాలను ఆయన ఖండించారు. ఆయన భావాల్లో చాలావరకూ ఆధునిక కాలానికి కూడా సమకాలీనంగా నిలవడం విశేషం. హిందూ సమాజంలోని కుల వ్యవస్థకు కూడా భారతి వ్యతిరేకంగా పోరాడారు. సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినా తన కుల గుర్తింపును విడిచి పెట్టేశారు. జీవించే ప్రతి జీవం సమానమేనని భావించారు. దీన్ని చూపించేందుకు ఒక యువ దళితునికి ఉపనయనం చేసి బ్రాహ్మణుని చేశారు. అప్పట్లో తర్వాతి తరాల వారి మనస్సులోకి పెద్దలు విభజన బీజాలు నాటడాన్ని వెక్కిరించారు. వేదాలను, గీతను బోధించేప్పుడు తమ స్వంత ఆలోచనలు దానిలో చేర్చి కువ్యాఖ్యానాలు చేయడాన్ని బహిరంగంగా ఖండించారు. దళితులను హిందూ ప్రధాన స్రవంతిలోకి తీసుకు రావడానికి ఆయన గట్టిగా మద్దతిచ్చారు. తమిళనాట సుబ్రహ్మణ్య భారతి భావాత్మక విప్లవాన్ని సాధించారు. సంస్కరణ, దేశభక్తి, జాతీయ వాదం, తమిళ భాష ఔన్నత్యం వంటి అంశాల్లో ఆయన కవితలు తమిళులను తీవ్రంగా ప్రభావితం చేశాయి. సామాన్యమైన ప్రజలు ఆయన కవితలను కంఠస్థం చేసి సందర్భానుసారం ప్రస్తావించే స్థాయికి వచ్చాయి. కోట్లాదిమంది ప్రజలు ఆయన రాసిన కవితల పంక్తులను ప్రస్తావించడం విశేషం. ప్రేమ, భక్తి, కరుణ, శాంతి, యుద్ధం వంటి సార్వజనీనమైన అంశాల్లోనూ భారతి గీతాలు సందర్భానుసారంగా ప్రజల నాలుకలపై నర్తించాయి. భారత ప్రభుత్వం, మానవ వనరుల అభివృద్ధి శాఖతో కలిసి 1987లో అత్యున్నత జాతీయ స్థాయి సుబ్రహ్మణ్య భారతి పురస్కారాన్ని నెలకొల్పి ప్రతి సంవత్సరం హిందూ సాహిత్యంపై అత్యున్నత స్థాయి రచనలు చేసిన రచయితలను సత్కరిస్తోంది. భారతీయార్ విశ్వవిద్యాలయాన్ని ఆయన పేరిట 1982లో కోయంబత్తూరులో నెలకొల్పారు. మెరీనా బీచ్ వద్ద, భారత పార్లమెంటు భవనం వద్ద భారతీయార్ విగ్రహాన్ని నెల కొల్పారు. కోయంబత్తూరు లోని భారతీయార్ రోడ్డు, న్యూఢిల్లీ లోని సుబ్రమణియం భారతి మార్గ్,ఇలా ఎన్నో రోడ్లుకు ఆయన పేరు పెట్టారు. కర్ణాటక సంగీత రంగంలో తరచుగా వినవచ్చే కృతుల్లో సుబ్రహ్మణ్య భారతి కీర్తనలు ఉన్నాయి. ఆయన రచించిన పలు కీర్తనలను పలువురు కర్ణాటక సంగీత విద్వాంసులు కచేరీల్లోనూ, రికార్డుల్లోనూ గానం చేశారు. 1921 సెప్టెంబరు 12లో అర్థరాత్రి ఆయన మరణించారు.

# మంథని అభివృద్ధి పై చర్చకు సిద్ధమా..?

**మంథని సెగ్మెంట్ లో నాలుగున్న రేండ్ల బీఆర్ఎస్ పాలన.. దశబ్దాల కాంగ్రెస్ పాలన పై..**

**పుట్ట మధును తిడితేనే పదవులు వస్తాయని ఆశ పడకు..**

**పార్టీలు మార్చిన నీ చరిత్ర మరవకు**

**మరోమారు పుట్ట మధు పై నోరు జారితే సహించేది లేదు**

**కాంగ్రెస్ నేతకు బీఆర్ఎస్ నాయకుల హెచ్చరిక**




**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** మంథని నియోజకవర్గం ఏర్పడిన నాటి నుండి దశబ్దాల కాలం అధికారంలో కొనసాగిన కాంగ్రెస్ పాలనలో.. నాలుగున్నరేండ్ల బీఆర్ఎస్ పాలన పై బహిరంగ చర్చకు సిద్ధమా.. అంటూ కాంగ్రెస్ నేతకు బీఆర్ఎస్ నాయకులు సవాల్ విసిరారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. పదవులకు ఆశపడి మీ మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబుల మెప్పు కోసం పుట్ట మధును దూషిస్తున్నావని, ఇక పై నీ పద్ధతి మార్చుకోవాలని లేని యెడల తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. యూట్యూబ్ ఛానల్ పెట్టి పాడిందే పాట పాడుతూ.. రాజకీయంగా బీఆర్ఎస్ నాయకులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నావని, సంస్కారానికి నిలువెత్తు నిదర్శనం మీ మంత్రి శ్రీధర్ బాబు అని చెబుతుంటారే.. మీకు నేర్పిన సంస్కారంతోనే.. మాట్లాడుతున్నావా.. అని ప్రశ్నించారు. అధికార పలుకుబడితో బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు పిర్యాదులు చేసి కేసులు పెట్టించే నైజామ్ నీది.. దానిపై చట్టం మీద ఉన్న నమ్మకంతో హైకోర్టును ఆశ్రయించి తప్పుడు పిర్యాదు చేసిన.. తప్పుడు కేసు పెట్టిన వారిపై చర్యలు తీసుకునేలా చేస్తామని హెచ్చరించారు. రద్దుయైన పదవులనే చెప్పుకుంటూ తిరుగుతున్నావని మీ కాంగ్రెస్ పార్టీ నాయకులే చెబుతున్నారని సిగ్గు శరం ఉన్నవాళ్లు ఇలా వ్యవహారిస్తారా.. అని ప్రశ్నించారు. మంథని నియోజకవర్గంలో ఎమ్మెల్యేలుగా ఏ పార్టీ అభ్యర్థులు అధికారం చేలాయించారు. వారు చేసిన అభివృద్ధి ఏమిటి.. నాలుగున్నరేండ్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే చేసేందేమిటో తేల్చుకుందాం.. అంటూ మరోమారు బహిరంగ చర్చకు సవాల్ విసిరారు. బహిరంగ చర్చకు కేవలం నీ వర్గంతో పాటు.. నీ వ్యతిరేక వర్గాన్ని కూడ తీసుకుని రా.. మేము సంసిద్ధంగా ఉన్నామంటూ పిలుపునిచ్చారు ఇకనైనా పుట్ట మధు పై, బీఆర్ఎస్ నాయకుల పై అవాకులు, చేవాకులు మాట్లాడితే తగిన మూల్యం చెల్లించాలిసి వస్తుందని హెచ్చరించారు. ఈ విలేకర్ల సమావేశంలో కమాన్ పూర్ మాజీ జడ్పిటిసి మేకల సంపత్ యాదవ్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, పెంచికల్ పేట్ మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, మాజీ ఎంపిటీసి బోనాల వెంకటస్వామి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, బీఆర్ఎస్ నాయకులు నీలం శ్రీనివాస్, తోట రాజ్ కుమార్ లు పాల్గొన్నారు.

# బిజేపి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని:** రామగుండం నియోజకవర్గ యాత్ర ప్రముఖ్ మెరుగు హనుమంతు గౌడ్ఆధ్వర్యంలో కార్యక్రమఅతిథిగా రామగుండం బిజేపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి, విశిష్ట అతిథిగా గోమాస శ్రీనివాస్ పాల్గొనడం జరిగిందికాంగ్రెస్ పార్టీ మోసపూరిత విధానాలను నిరసిస్తూ భాజపా ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈర్యాలీ,ఎన్.టీ.పీ.సి నుండి బయలుదేరిన ర్యాలీ గోదావరిఖని చౌరస్తా మీదుగా, 5 ఇంక్లైన్ చౌరస్తా, విఠల్ నగర్,తిలక్ నగర్,రమేష్ నగర్,అడ్డగుంటపల్లి, మార్కండేయ కాలని,జి.ఎం కాలనీలలో ర్యాలీగా కొనసాగి లక్ష్మీనగర్ చౌరస్తాలో ముగించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గోమాస శ్రీనివాస్, కందుల సంధ్యారాణి మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కి ఏడాది కాలం గడచినప్పటికీ వారు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలం అయ్యారని,ప్రజలను మోసం చేస్తూ తాము పెద్దగా ఏదో సాధించినట్టు,విజయోత్సవాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు.ప్రజలు భారాస సర్కారుకు బుద్ధి చెప్పి, కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగిస్తే.ఏడాది పాలన పూర్తవుతున్నా ఇచ్చిన ఆరు గ్యారంటీలు పూర్తిగా అమలు చేయకుండా మోసం చేస్తోందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఏడాది పాలనకే విజయోత్సవాల పేరిట ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు.రైతు భరోసా,మహిళలకు రూ.2500, రూ. 4 వేల పింఛన్తోపాటు యువతి యువకులకి ఇచ్చిన ఇతర హామీలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు.ప్రభుత్వాలు ఏర్పడితే ప్రజల తలరాతలు మారాలి కాని, ఇక్కడ విగ్రహాల రూపాలు మారుతున్నాయని అన్నారు.నియోజకవర్గం ప్రజలకు కాంగ్రెస్ పార్టీ వాగ్దానాల వెనుక దాగిన వాస్తవాలను తెలియజేయడానికి, వారికి బీజేపీ ఆదర్శాలను చేరువ చేసేందుకు ఈ ర్యాలీ నిర్వహించబడిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నడిపిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల దృష్టికి తీసుకువస్తూ, కాంగ్రెస్ విధానాల మోసాలను ఎండగట్టడం బీజేపీ బాధ్యతగా భావిస్తోంది అని రాబోయే రోజుల్లో రామగుండం నియోజకవర్గం మొత్తం భాజపా జెండా ఎగరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ ర్యాలీ రామగుండం ప్రజల్లో ఉత్సాహాన్ని నింపుతూ, కాంగ్రెస్ పార్టీపై నమ్మకాన్ని కోల్పోవడానికి మేల్కొలుపు తుంది అన్నారు. భాజపా పార్టీ ప్రజలకు సేవ చేస్తూ, రామగుండం నియోజకవర్గం అభివృద్ధి దిశగా నడిపేందుకు సిద్ధంగా ఉందని ఈ ర్యాలీ ద్వారా మరోసారి స్పష్టం చేసింది.ఈ కార్యక్రమంలో జిల్లా యాత్ర ప్రముఖ్ కాశీపేట శివాజీ, రామగుండం యాత్ర సహ ప్రముఖ్ పిడుగు కృష్ణ, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సోమారపు లావణ్య, పెద్దపల్లి రవీందర్ ,మహావాదిరామన్న,జక్కుల నరహరి,జనగామ శివరాం,బూడిద రమేష్ మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీశ్,కోడూరిరమేష్, గుండబోయినభూమాన్న , గోపగాని నవీన్ గౌడ్,బాణాల స్వామి నాయకులు సిలువేరు అంజి,ఈదునూరిచిరంజీవి, పళ్ళికొండ నర్సింగ్ ,తోట కుమారస్వామి,అందె రాజ్ కుమార్, పంగ రవి, బుంగ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ ఆర్ సి పెద్దపల్లి జిల్లా కో ఆర్డినేటర్ గా దుర్గం సరిత




**అగ్నిధార న్యూస్,( రామగుండం):** నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ పెద్దపల్లి జిల్లా కో ఆర్డినేటర్ గా రామగుండం ఎన్టిపిసి ఆటోనగర్కు చెందిన దుర్గం సరిత ఎంపికయ్యారు. జగిత్యాల రూరల్ మండల పరిధిలోని శ్రీ లక్ష్మీనరసింహ గార్డెన్స్ లో మంగళవారం జా తియ మానవ హక్కుల దినోత్సవ సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) ఆధ్వర్యంలో నేషనల్ మీట్ నిర్వహించారు .ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు ఐలేని శ్రీనివాస్ రావు మాట్లాడుతూ జాతియ మానవ హక్కుల పరిరక్షణ కోసం హక్కులు ఎలా సాధించుకోవాలో వివరించారు. అలాగే దుర్గం సరిత ను పెద్దపల్లి జిల్లా కో ఆర్డినేటర్ గా నియమిస్తున్నట్లు శ్రీనివాస్ గ నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా బాధ్యతలు అప్పజెప్పిన నేషనల్ చైర్మన్ శ్రీనివాస్ కి అలాగే నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) జిల్లా కమిటీ, రాష్ట్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు

# నూతన దంపతులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

**మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం, వెల్జాల్ గ్రామ వాస్తవ్యులు పులిజాల వెంకటమ్మ కీర్తిశేషులు పెంటయ్య కుమారుడు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పులిజాల అమీరా ఉమాదేవి వివాహం వెల్జాల్ లోని స్వగృహంలో నూతన వధూవరులను ఆశీర్వది%శీ%చి శుభాకాంక్షలు తెలియజేసినకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,అనంతరం నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యట నరసింహ , కడ్తాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిచ్చ నాయక్, డీసీసీ కార్యదర్శి రవీందర్ యాదవ్, ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, వెల్జాల్ మాజీ ఎంపీటీసీ ఎం అంబాజీ, మాజీ ఉపసర్పంచ్ అజీజ్, మండల్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆరిఫ్, కల్వకుర్తి అసెంబ్లీ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్ నాయకులు రాజు, జాఫర్ ,చింతకాయల లక్ష్మణ్, నజీర్, దుబ్బ నరేష్, వద్ద జంగయ్య, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాజీమార్గమే రాజామార్గం

**14న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి.**

**లోక్ అదాలత్ ద్వారా ఇరువర్గాల కక్షీదారులు అంగీకారయోగ్యమైన సత్వర పరిష్కారం పొందవచ్చు.**

**: పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,**




**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రాజీమార్గం రాజమార్గమని, కక్షలు, కార్పణ్యాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాల కక్షీదారులు అంగీకారం తో సత్వర పరిష్కారం పొందవచ్చు అని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి గ అన్నారు. ఈ మేరకు బుధవారం పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ నెల 14వ తేదీన జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీపడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండ బుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్ ఫండ్ కేసులు, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గ మని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్లు, పోలీస్ సిబ్బంది రాజీపడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడానికి సీఎం కప్..!



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించడానికి సీఎం కప్ క్రీడలను నిర్వహించడం జరుగుతుందని కమాన్ పూర్ ఎంపీడీవో లలిత అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం సీఎం క్రీడలను ప్రారంభించారు. ఇందులో కబడ్డీలో పోటీలు వాలీబాల్ 18 సంవత్సరాల లోపు వారికి నిర్వహించడం జరిగింది. ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. అలాగే క్రీడల్లో గెలుపోటములు సహజమని ఓటమిని గెలుపుగా స్వీకరించి మరింత పోటీ పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి విజయ్ కుమార్, ఎంపీ ఓ భాస్కర్ కమాన్ పూర్, గుండారం పంచాయతీ కార్యదర్శులు రాజ్ కుమార్, బచ్చల భాస్కర్, పిఈటి రేణుక, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఇసుక వేలం పాట..!



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ లో గల ఒక ట్రాక్టర్ ఇసుకను ఈ నెల12న వేలం వేయనున్నట్లు తహసిల్దార్ వాసంతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇసుకను బహిరంగ వేలంలో అమ్ముటగాను క్రింద పరచిన ప్రదేశం అనగా పోలీస్ స్టేషన్ కమాన్ పూర్ ఆవరణలో గల ఇసుక వేలం వేయడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 12వ తేదీన గురువారం 11 గంటలకు పోలీస్ స్టేషన్ ఆవరణలో వేలం వేయడం జరుగుతుందని ఆసక్తి గలవారు వారి యొక్క జీఎస్టీ లైసెన్స్ తో హాజరుకావాలని పేర్కొన్నారు. అలాగే నిర్ణయించిన ప్రకారం 500 రూపాయలు ధరావత్తు కట్టుటకు సిద్ధపడి హాజరు కావాల్సి ఉంటుందని వెల్లడించారు. ఈ వేలంలో పాల్గొనేవారు రిటర్న్ కాపి సమర్పించవలెను, వేలం దక్కని వారికి వేలం ముగిసిన అనంతరం చెల్లించిన పైకమును రసీదు తీసుకొని సొమ్ము తిరిగి ఇవ్వబడునని తెలిపారు. ఎక్కువ పాట పాడిన వారికి సరుకు స్వాధీనపరచుట జరుగుతుందని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు వేలంలో పాల్గొనాలని కోరారు.

# ప్రపంచ ఆవిష్కరణల కేంద్రంగా తెలంగాణ





**- ఐటి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**

**అగ్నిధార న్యూస్ మంథని :** తెలంగాణను ప్రపంచ ఆవిష్కరణల కేంద్రంగా, ఆధునిక సాంకేతికతకు చిరునామాగా అభివృద్ధి చేయడంలో తమ ప్రభుత్వం నిరంతరం పాటుపడుతోందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు వెల్లడించారు.కృత్రిమ మేధ, జీవశాస్త్రాలు, టెక్నాలజీ రంగాల్లో దిగ్గజ సంస్థలను ఆకర్షించడం ద్వారా ఇప్పటికే పెట్టుబడుల ఆకర్షణ కేంద్రంగా నిలిచిందని ఆయన తెలిపారు.బుధవారం నాడు న్యూజెర్సీ ఇన్నోవేషన్స్ ఇన్ స్టిట్యూట్, న్యూజెర్సీ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలతో, టీ-హబ్ ఫౌండేషన్ వాణిజ్య, సాంకేతిక ఆవిష్కరణల భాగస్వామ్యంపై అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న సందర్భంగా ఆయన ప్రసంగించారు. ప్రతిభావంతులను ప్రోత్సహించడంలో సానుకూల వాతావరణాన్ని సృష్టించడం ద్వారా భారతీయ అమెరికన్లు, వృత్తి నిపుణులకు న్యూజెర్సీ అవకాశాలను కల్పిస్తోందని అన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా రాష్ట్రం ఇతోధిక అభివృద్ధిని సాధిస్తుందన్న ఆశాభావం తనకు ఉందని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. అవగాహన ఒప్పంద కార్యక్రమంలో న్యూజెర్సీ లెఫ్టినెంట్ గవర్నర్ తాహెషా వే , రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, టీ హబ్ సిఇఓ సుజిత్ జాగిర్దార్, చీఫ్ డెలివరీ ఆఫీసర్ ఫణి కొండేపూడి తదితరులు పాల్గొన్నారు.

# బఫర్ జోన్ లో ఉన్న అక్రమ నిర్మాణాలను కూల్చి వేయాలి

### చెన్నూరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి .నయీమ్.



**అగ్నిధారన్యూస్. మందమర్రి డిసెంబర్ 11. :** మందమర్రి పట్టణంలో ఊరు మందమర్రి చెరువుకు సంబంధించిన బఫర్ జోన్ లో ఉన్న అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలి : ఎండీ నయీం.చెన్నూరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు. ఊరు మందమర్రి చెరువు ప్రాంతానికి సంబంధించిన బఫర్ జోన్ లో తవక్కల్ పాఠశాల బహుళ అంతస్థుల నిర్మాణాలు, అక్రమంగా,నిబంధనలకు విరుద్ధంగా కట్టారని,ఇదే కాక ఇతర నిర్మాణాలు బఫర్ జోన్ లోపల అక్రమంగా జరిగాయని, దీనికి సంబంధించిన శాఖలు అయినటువంటి మందమర్రి మున్సిపల్ కమిషనర్ కి , మందమర్రి తహసీల్దారుకి,అదేవిధంగా ఇరిగేషన్ ఏఈకి, బుధవారం రోజున, చెన్నూరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎండి నయీం మాట్లాడుతూ... వర్షాకాలం లో మొదలైన సర్వే ఇప్పటి వరకు కూడా జరగకుండా అధికారులు ఆలస్యం చేస్తూ వస్తున్నారు.అడిగితే సర్వే జరుగుతుంది అనే సమాధానం చెబుతున్నారు. కొన్ని నెలలు కావస్తున్న సర్వే మొదలై ఇంకా కూడా పూర్తి కాకపోవడం వెనుక ఉద్దేశం ఏమిటో అధికారులకే తెలియాలని, దీనీ వెనుక ఎటువంటి దురుద్దేశం ఉన్న స్థానిక అధికారుల మీద,ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.ఇప్పటికైనా ఊరు మందమర్రికి సంబంధించిన సర్వే త్వరగా జరపాలని,అలాగే బఫర్ జోన్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను కూల్చివేయాలని,దీనికి పర్మిషన్ ఇచ్చిన అధికారులపై కూడా శాఖ పరంగా చర్యలు తీసుకోవాలని యువజన కాంగ్రెస్ చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు ఎండి.నయీం ఆరోపించడం జరిగింది.

# సింగరేణి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి.



### అర్జీ త్రీ మరియు అడ్రియాల ప్రాజెక్ట్: జి.యం.లు

**అగ్నిధార(రామగిరి మండలం) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ పరిధిలో ఈనెల 23 న నిర్వహించే సింగరేణి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని రామగుండం అర్జీ త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మరియు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వేంకటేశ్వర్లు అన్నారు. సంబంధిత గనుల, విభాగాల అధికారులతో స్థానిక జి.యం.కార్యాలయం నందు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో అదేవిధంగా వివిధ గనులు,విభాగాల్లో నిర్వహించాల్సిన సింగరేణి దినోత్సవ వేడుకలకు సంబంధించి ఏర్పాట్లపై దృష్టి సాధించి వేడుకలు విజయవంతం అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఎస్వోటు జి.ఎం లు జి. రఘుపతి,బండి సత్య నారాయణ,ఏరియా ఇంజినీర్ వై.వి. శేఖరబాబు,ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్,ప్రాజెక్ట్ అధికారులు సి.హెచ్.వెంకటరమణ, జె.రాజశేఖర్,పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు కె.చంద్రశేఖర్,రాజేంద్ర కుమార్,కాశీ విశ్వేశ్వరరావు, కె.ఐలయ్య,పి.రాజారెడ్డి, ఆర్.రాజేశ్వరి, షబ్బీరుద్దీన్,గుర్రం శ్రీహరి,వివిధగనుల విభాగాధిపతులు, సంక్షేమ అధికారులు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి మహిళా ఉద్యోగులకు కౌన్సిలింగ్.



**అగ్నిధార(రామగిరి మండలం) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ సింగరేణి సంస్థ రామగుండం అర్జీ త్రీ మరియు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో బదిలీ వర్కర్లు,జనరల్ మజ్దూర్లుగా విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులు గనులు, విభాగాలలో వారికోసం గుర్తించబడిన హెూదాలలో పనిచేస్తూ,పదోన్నతులు పొందేందుకు ఉన్నటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని రామగుండం అర్జీ త్రీ ఏరియా ఎస్వోటుజియం గుంజపడుగు రఘుపతి అన్నారు.రామగుండం అర్జీ త్రీ అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జి.యం. కార్యాలయం లోని వివిధ విభాగాల్లో బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లుగా విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులకు సంబంధిత కమిటీ ఆధ్వర్యంలో జి.యం. కార్యాలయం నందు కౌన్సెలింగ్ నిర్వహించారు.వారికి సర్ఫేస్ లో పని చేసేందుకు వీలుగా ఉన్నటువంటి 16 రకాల పోస్టుల గురించి క్షుణ్ణంగా తెలియజేసి,ఆ హెూదాలలో ఉండే పని విధానాన్ని కూడా వివరించారు.ఈ కౌన్సిలింగ్ కు మొత్తం 16 మంది మహిళా బదిలీ వర్కర్లు,జనరల్ మజ్దూర్ ఉద్యోగులు హాజరయ్యారు.దీని ఆధారంగా మహిళా ఉద్యోగులు ఎంచుకున్న పోస్టులకు సంబంధించిన శిక్షణను అందించి, విధులకు పంపించడం జరుగుతుందని అన్నారు. కావున మహిళా ఉద్యోగులందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక ప్రయోజనంతో పాటు,భవిష్యత్తులో పదోన్నతులు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐఈ డిజియం కె.చంద్రశేఖర్,పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం,మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృపానంద్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# జి.యం.కార్యాలయంలో మల్టీ డిపార్ట్మెంట్ ల్ సమావేశం.



**అగ్నిధార(రామగిరి మండలం) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ పరిధిలో సమయపాలన పాటిస్తూ, అంకిత భావంతో విధులు నిర్వహించాలని రామగుండం అర్జీ త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా ఆర్జీ త్రీ మరియు ఏ.పీ.ఏ ఏరియా జి.యం. కార్యాలయ ఉద్యోగులకు మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం నిర్వహించి సంస్థ స్థితిగతులతో పాటు,ఏరియా ఆర్థిక పరిస్థితుల పట్ల అవగాహన కల్పించి, ఉద్యోగులకోసం నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు తెలియజేయడం జరిగింది.ఈ సమావేశానికి రామగుండం అర్జీ త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు హాజరై ఉద్యోగులందరికీ దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులందరూ సమయపాలన పాటిస్తూ, అంకిత భావంతో పని చేసి,పని గంటలను వృధా చేయకుండా విధులు నిర్వహించాలని అన్నారు.

జి.యం.కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగులకు బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత కు ప్రత్యక్షంగా సంబంధం లేకపోయినా పరోక్షంగా సంబంధం ఉంటుందని, గనుల కార్యకలాపాలకు సంబంధించి దిశా నిర్దేశం జి.యం. కార్యాలయం లోని వివిధ విభాగాల ద్వారా జరుగుతుందని, కావున హెూదాకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ బాధ్యతతో కూడిన విధులు నిర్వహించాలని సూచించారు.ప్రతి ఉద్యోగి సక్రమంగా పని చేస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ,సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు.ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,కావున ఉద్యోగులందరూ దీనిని గమనించి,సమిష్టి కృషితో నాణ్యత,ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సంస్థను మరింత ముందుకు తీసుకు వెళ్లాలని కోరారు. భవిష్యత్తులో కంపెనీ లక్ష్యాలకు సంబంధించిన కార్యచరణ ప్రణాళికపై అవగాహన కల్పించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటి కప్పుడు రూపొందించే ప్రణాళికలకు అనుగుణంగా పని చేసేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. సంస్థ పై వినియోగదారుడు పెట్టుకున్న నమ్మకాని వమ్ము చేయకుండా చూడటం మనందరి బాధ్యత అని అన్నారు. తదుపరి సంస్థ అభివృద్ధికి సంబంధించి హాజరైన ఉద్యోగుల నుండి సలహాలు,సూచనలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి,ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర బాబు, ఎస్వోటుజియం జి.రఘు పతి,ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ఐఈ డిజిఎం కె.చంద్ర శేఖర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, పర స్నల్ విభాగాధిపతి బి.సుదర్శనం, విభాగాధిపతులు రాజేంద్ర కుమార్, పి.రాజారెడ్డి, బి.వి.సత్యనారాయణ, నాగేశ్వరరావు, కె.ఐలయ్య,రాజేశ్వరి, గుర్రం శ్రీహరి,ఇతర అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# ముగిసిన కంపెనీ స్థాయి అథ్లెటిక్స్,స్విమ్మింగ్,త్రో బాల్ పోటీలు.







**అగ్నిధార(రామగిరి మండలం) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ పరిధిలో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి కోల్ ఇండియా స్థాయిలో సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని రామగుండం అర్జీ త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.రామగుండం అర్జీ త్రీ అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహించిన కంపెనీ స్థాయి అథ్లెటిక్స్ , స్విమ్మింగ్,త్రో బాల్ పోటీలలో భాగంగా బుధవారం రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి రామగుండం అర్జీ త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటల పోటీలలో గెలుపు ఓటములు తాత్కాలికమని కావున క్రీడాకారులు పట్టు వదలకుండా సాధన చేస్తే విజయం తప్పకుండా వరిస్తుందని అన్నారు. క్రీడాకారులు క్రమం తప్పకుండా సాధన చేస్తూ కోల్ ఇండియా స్థాయి పోటీల్లో రాణించి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ పోటీలను నిర్వహించడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విజయ వంతం చేయడంలో కృషి చేసిన నిర్వాహకులందరికీ అభినందనలు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు వారి అభిప్రాయాలను తెలియజేస్తూ పోటీల సందర్భంగా చాలా చక్కని వసతులు,ఏర్పాట్లు చేశారని అన్నారు. ఎలాంటి విభేదాలకు తావివ్వకుండా నిర్వాహకులు ఈ పోటీలను నిర్వహించడం సంతోషకరమన్నారు.ఈ పోటీల్లో బెల్లంపల్లి-మందమర్రి, శ్రీరాంపూర్,రామగుండం వన్ మరియు టూ రామగుండం అర్జీ త్రీ-భూపాలపల్లి, మణుగూరు-ఇల్లందు, కార్పోరేట్-కొత్తగూడెం రీజియన్ల నుండి సుమారు 300 మంది క్రీడాకారులు 49 విభాగాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, ఎన్. శ్రీనివాసరావు, అధికారుల సంఘం అధ్యక్షుడు సి. హెచ్. వెంకటరమణ, ఎస్వోటుజియం జి.రఘుపతి,పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు షబ్బీరుద్దీన్, గుర్రం శ్రీహరి,గౌరవ కార్యదర్శి వి.సునీల్ ప్రసాద్,అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లి, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నరసింహ రెడ్డి,ఇతర అధికారులు,స్పోర్ట్స్ సూపర్వైజర్లు,కార్మిక సంఘాల నాయకులు, సీనియర్ క్రీడాకారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుల సమావేశం



**అగ్ని ధార న్యూస్,ధర్మసాగర్ :**జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో వివిధ మండలాలకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. ధర్మసాగర్, కాజిపేట్, వేలేర్ మండలాలకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయుల సమావేశం కాంప్లెక్స్ ఇన్చార్జి ధర్మ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు .ఈ సమావేశంలో 'ఇంగ్లీష్ ఫర్ సైంటిఫిక్ అండ్ టెక్నాలజికల్ కమ్యూనికేషన్ ' అను అంశాన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ ఆచార్యులు ఆంజనేయులు కీలక ఉపన్యాసం చేస్తూ, సైన్సును టెక్నాలజీని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో ఎఫెక్టివ్ కమ్యూనికేషన్ అనేది చాలా కీలకం. సంక్లిష్ట ఆలోచనలు ,ప్రయోగాలు పరిశోధనలు, వాటి ఫలితాలు సామాన్య మానవునికి దరి చేరాలంటే ఖచ్చితమైన పదజాలం, పరిభాష ,స్పష్టమైన వాక్య నిర్మాణం, రేఖాచిత్రాలు గ్రాఫులు అవసరం అవుతాయి.సైంటిఫిక్ మరియు టెక్నికల్ కమ్యూనికేషన్ కోసం ఇంగ్లీషులో ప్రావీణ్యం సంపాదించడం ద్వారా పరిశోధకులు, శాస్త్రవేత్తలు ఇంజనీర్లు ,డాక్టర్లు తమ జ్ఞానాన్ని సమర్థవంతంగా పంచుకోగలుగుతారు. పాఠశాల దశలోనే విద్యార్థుల్లో ఆంగ్లభాషపై పట్టు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు .విశ్రాంత ఆంగ్ల ఉపాధ్యాయులు వకలాభరణం శ్రీనివాస్ మాట్లాడుతూ.. తాను ఓవర్సీస్ ఎరిత్రియ, లిబియా, ఒమన్ మస్కట్ లాంటి దేశాలలో అధ్యాపకుడిగా చేసిన తన సేవలను ,అనుభవాలను పంచుకున్నారు .ఈ మూడు మండలాలకు చెందిన ఉపాధ్యాయులు తమ పాఠశాలలో ఆంగ్లంలో జరుగుతున్న నవీన బోధన అభ్యసన పద్ధతులు సృజనాత్మకంగా భాషా దినోత్సవం జరపాల్సిన తీరు,ఆంగ్ల భాష ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబోవు ఇంగ్లీషు ఒలంపియాడ్ పోటీల విషయంగా విద్యార్థులను ఎలా సన్నద్ధం చేయాలో గ్రూపులుగా చర్చించి సారాంశాలను ప్రజెంటేషన్ చేశారు.

# సీసీ రోడ్డు పనులకు నాణ్యతమైన సిమెంటు వాడాలి

### కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలోని 12వ వార్డులో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి నిధుల ద్వారా చేపడుతున్న పనులను కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ సీసీ రోడ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సీసీ రోడ్డు పనులు నాణ్యతమైన సిమెంటు ఇసుక ద్వారా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మిర్యాల శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్ లు చిన్న రాంరెడ్డి, శ్రీధర్ రెడ్డి, నాయకులు పడకంటి వెంకటేష్, దున్న సురేష్, నవీన్, దాస్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న గుట్కా సంచులు స్వాధీనం



### నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్, డీఎస్పీ వెంకటేశ్వర్లు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలో సాయంత్రం నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పి గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మరియు కల్వకుర్తి డీఎస్పి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున , సబ్ఇన్స్పెక్టర్ మాధవరెడ్డి మరియు సిబ్బంది కలిసి కల్వకుర్తి పట్టణం లోని హైదరాబాద్ చౌరస్తా లో వాహనాల తనిఖీ లో భాగంగా హైదరాబాద్ చౌరస్తా వైపు నుండి వస్తున్న ఒక గుర్తు తెలియని ఆటోనుటఎ పి 22 వై 6310ఊ నడుపుతున్న వ్యక్తి అక్కడ ఉన్న పోలీసు సిబ్బందిని చూసి ఆటోను వెనక్కి తిప్పి వేగంగా పారిపోతుండగా పట్టుకొని డ్రైవర్ ను విచారించగా, తన పేరు సిద్ది నరసింహ తండ్రి పెంటయ్య , వయస్సు:35 సం,లు , వృతి:ఆటో డ్రైవర్, %ూజ%-మాదిగ గ్రామం, కర్కల్ పహాడ్ ,కడ్తాల్ మండలం , అని తెలిపినాడు తర్వాత ఆటోను తనిఖీ చేయగా ఆటో కు సంబందించినటువంటి డాకుమెంట్స్ సరిగ్గా మరియు ఆటో లో వ్యక్తిని విచారించగా సరియైన సమాదానం రాకపోవడం అందులోని సంచులలో నిషేదిత పొగాకు గుట్కలకు సంబందిన్చినట్టి సంచులు ఉండటం వలన వాటికి సంబంచిన రషీద్ లు, బిల్లులు ఎటువంటి ఆధారాలు చుపించాలేకపోవడం జరిగింది దాని వలన వాటిని పంచుల సమక్షం లో పంచనామా నిర్వహించి స్వాధీన పరుచుకొని డ్రైవర్ సిద్ధిగారి నరసింహ %ూ/శీ% పెంటయ్య ను విచారించగా అతని యజమాని ఆమనగల్ మండల కేంద్రానికి చెందిన క్రాంతి కుమార్ యొక్క ఆదేశాల ప్రకారం ప్రభుత్వం నిషేధించిన గుట్కా బస్తాలను కల్వకుర్తి లోని దుకాణంలలో ఇవ్వడానికి వస్తుండగా పోలీస్ వారు పట్టుకున్నారు అని తెలిపినాడు . తరవాత గుట్కాలు సంచులు మరియు డ్రైవర్ పై కేసు నమోదు చేయడం జరిగింది. స్వాధీనము చేసుకొన్న వాటిలో సాగర్ , 2విమల్ , 3.అర్ , అర్ 4.నవరతన్ పాన్ మసాలా పాకెట్స్ వీటి మొత్తం విలువ 2,00,000 లక్ష రూపాయలు ఉంటుంది అన్నారు.ఈకార్యక్రమంలో, పోలీసు సిబ్బంది నజీర్,తది తరులు పాల్గొన్నారు.

# మా నివాస భూమిని కబ్జా చేస్తే మేము ఊరుకోం..



## – కుచిరాజ్ పల్లి దళిత బిడ్డల వేదన

**అగ్నిధార న్యూస్ మంథని :**పెద్దపల్లి జిల్లా మంథని మండలం కూచిరాజ్ పల్లి శివారులోని సర్వే నెం 27 భూమి 1983 లో వచ్చిన వరదల కారణంగా అక్కడ నివసిస్తున్న మాదిగ కులస్తులు అక్కడి నుండి తమ నివాసాలను ఖాళీ చేసి ప్రస్తుత కూచిరాజ్ పల్లి లో నివాసం ఏర్పరచుకొని జీవనం కొనసాగిస్తున్నారు. అతి విలువైన ఈ భూమిపై కన్నేసిన గౌతం సత్యనారాయణ అనే వ్యక్తి గత 30 సంవత్సరాల నుండి ఈ పూర్తి భూమిని కబ్జా చేసి అమాయకులైన దళిత మాదిగలకు చెందిన ఈ భూమిని అప్పటినుంచి అనుభవిస్తున్నాడు. మా భూమి మాకు అప్పగించమని ప్రశ్నించిన అమాయకపు దళిత మాదిగలను అనేక సంవత్సరాలు నుండి మభ్యపెడుతూ కాలం వెళ్లదీస్తు వస్తున్నాడు. ఇటీవల కాలంలో ఈ భూమిని ఇతరులకు అమ్మినట్టు తెలియగా ఇక్కడ వెంచర్ ఏర్పాటు చేసి టెంట్ వేసి భూమి పూజ చేస్తున్నట్టు గమనించిన కూచిరాజ్ పల్లి దళిత మాదిగలు బుధవారం వెంచర్ వేసిన వారిని అడ్డుకొని గతం నుండి వారికి జరుగుతున్న అన్యాయాన్ని వివరించి మా భూమి మాకు అప్పగించవలసిందిగా కోరుతూ మాకు సంబంధించిన మా దళితుల భూమిలో ఏమైనా అక్రమ కట్టడాలు కానీ ప్లాట్లు పెట్టడం కానీ జరిగితే తీవ్ర ఆందోళన కార్యక్రమాలకు దిగుతామని సున్నితంగా అక్కడ వెంచర్ ఏర్పాటు చేసిన నిర్వాహకులకు మాదిగ కులస్తులు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దూడపాక మల్లేష్ , నాగెల్లి జానీ, ముక్క భూధమ్మ, దూడపాక శ్రీధర్ ,దూడపాక శంకర్ ,దూడపాక భూమయ్య ,దుడపాక సమ్మయ్య , దూడపక నర్సమ్మ ,కూచిరాజుపల్లి దళిత మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# విద్యార్థుల ఆరోగ్యమే మాకు ముఖ్యం



**అగ్నిధార న్యూస్ మంథని :**విద్యార్థుల ఆరోగ్యమే మాకు ముఖ్యమని గురుకుల ప్రిన్సిపల్ శ్రీనాథ్ పేర్కొన్నారు. బుధవారం మంథని పట్టణం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు) ప్రిన్సిపాల్ శ్రీనాథ్ అధ్యక్షతన ఆర్బిఎస్కే వైద్యులు విజయకుమార్, ఐశ్వర్య ఆధ్వర్యంలో అనీమియా ముక్త్ భారత్ లో భాగంగా రక్త పరీక్షలు, హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 5,6,7 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి, విద్యార్థులకు అవసరమైన ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనాథ్ మాట్లాడుతూ.... విద్యార్థుల ఆరోగ్యమే మాకు ముఖ్యమని, విద్యార్థులు గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువు మీద శ్రద్ధ వహిస్తారని ఆయన తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా హెల్త్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం గురుకులాల పట్ల అత్యంత జాగ్రత్త తో వ్యవహరిస్తుందని అయినా తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపల్ సరిత, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రమేష్, పాఠశాల హెల్త్ సూపర్వైజర్ కృష్ణకుమారి, ఫార్మసిస్ట్ శారద, ఏఎన్ఎం నిర్మల, సహాయకులు అబ్రు, తదితరులు పాల్గొన్నారు

# గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలి

– విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలి
– ప్రిన్సిపాల్ శ్రీనాథ్



**అగ్నిధార న్యూస్ మంథని :** విద్యార్థులు గురుకులాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని గురుకుల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ పేర్కొన్నారు. బుధవారం మంథని పట్టణం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు)లో ప్రిన్సిపల్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు పాఠ్యపుస్తకాల బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనాథ్ మాట్లాడుతూ...గురుకులాలను ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గురుకులాల వల్ల విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత స్థితిలో ఉన్నారని గుర్తు చేశారు. కష్టపడే తత్వం అలవర్చుకొని విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకెళ్లాలని ఆయన సూచించారు. ప్రభుత్వం విద్యార్థుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని ప్రతి సౌకర్యాన్ని అందజేస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపల్ సరిత, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రమేష్, బోధన బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జిల్లాకు మరో అవార్డు

రాష్ట్రపతి చేతుల మీదుగా స్వీకరించిన కలెక్టర్.
2022-23 సంవత్సరానికి మహిళా ఫ్రెండ్లీ పంచాయతీ
ఉత్తమ పంచాయతీగా ఎంపికైన చిల్లపల్లి గ్రామం.
75 లక్షల నగదు బహుమానం గెల్చుకున్న చిల్లపల్లి.



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, డిసెంబర్-11:** మంథని మండలం చిల్లపల్లి గ్రామానికి వచ్చిన జాతీయ పంచాయతీ అవార్డు ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అందుకున్నారు. బుధవారం ఢిల్లీలో నిర్వహించిన జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధాన తో కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి పాల్గొన్నారు. 2022-23 వ సంవత్సరంలో మహిళా ఫ్రెండ్లీ పంచాయతీలలో దేశంలోనే మంథని మండలం చిల్లపల్లి గ్రామపంచాయతీ ఉత్తమ పంచాయతీగా ఎంపిక కావడం జరిగింది. గ్రామంలోని ఆరు సంవత్సరాల పిల్లలందరినీ ఐసిడిఎస్ లో రిజిస్టర్ చేయడం, గ్రామ సభలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం, స్వ శక్తి మహిళా సంఘాలకు రుణాలు అందడం, మాతా శిశు మరణాలు సున్నా కు తగ్గడం, బాలికల విద్య ప్రోత్సాహం వంటి కార్యక్రమాలు అమలు చేసినందుకు చిల్లపల్లి గ్రామం ఉత్తమ గ్రామంగా ఎంపిక కావడం జరిగింది. ఉత్తమ మహిళా ఫ్రెండ్లీ గ్రామంగా ఎంపికైన చల్లపల్లి గ్రామానికి 75 లక్షల రూపాయల నగదు బహుమతి వచ్చిందని, ఈ నిధులను గ్రామ అభివృద్ధికి వినియోగించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో ఇదే రీతిలో మహిళల అభ్యున్నతి కొరకు గ్రామంలో పనులు జరగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డి .పి. ఓ . వీర బుచ్చయ్య , జడ్పీ సీఈవో నరేందర్, డి.ఆర్. డి . ఓ . రవీందర్ , డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్ కుమార్, ఎంపిడిఓ పూర్ణ చందర్ రావు, మండల పంచాయతీ అధికారి శేషా సూరి, డి.పి.ఎం రజాక్, పంచాయతీ కార్యదర్శి రాం కిషోర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కుట్రదారులు పుట్టుకొచ్చారు





ట్రెసా అంటే నమ్మకం భరోసా, భద్రత, నమ్మకం,
పులి చర్మం కప్పుకుంటే కుక్క పులి కాదు.
కుట్రదారులు విచ్ఛిన్నకారులు వస్తారు జరభద్రం.
రెవెన్యూ శాఖకు పూర్వవైభవం వస్తుంది.
ట్రెసా రాష్ట్ర అధ్యక్షులు వంగ రవీందర్.

బుధవారం రోజు పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ సమీకృత కార్యాలయంలో తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, కలెక్టరేట్ ఏవో డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సర్వసభ్య సమావేశానికి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవీందర్ హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో( ట్రెసా) కట్టుబడి ఉంది అన్నారు. గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి అనేక కుట్రలు పన్నింది అన్నారు. వేలాదిమంది ఉద్యోగుల మనోభావాలను దెబ్బతీసింది అన్నారు.విలీనం చేసే కుట్రలు చేసిందన్నారు. అయినప్పటికీ

తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ( ట్రెసా) ఆధ్వర్యంలో ఆనాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుని పలుమార్లు కలిసి క్షేత్రస్థాయి పరిస్థితులను వివరించానని రవీందర్ తెలిపారు. ఆనాటి ప్రభుత్వంలో ఉన్న భయానక పరిస్థితులు నేడు రెవెన్యూ శాఖలో లేవన్నారు. రెవెన్యూ ఉద్యోగులను చీకటి రోజుల నుండి నేడు వెలుతురులోకి వచ్చామన్నారు. ఉద్యోగుల సంక్షేమంతో పాటు, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎన్నో ఏళ్లుగా, ట్రెసా పనిచేసుకుంటూ పోతూ ఉన్న క్రమంలో.. ఈ మధ్యకాలంలో ఏవో కొత్త కొత్త సంఘాల పేరుతో ఉద్యోగులను క్యాడర్ల వారిగా క్యాస్ట్ ల వారీగా విడదీయడానికి తీయడానికి భారీ కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. వీఆర్ఏ క్యాడర్ నుండి డిప్యూటీ కలెక్టర్ క్యాడర్ వరకు ఉన్న సమస్యలను పరిష్కరించడంలో ( ట్రెసా) నిర్విరామంగా కృషి చేస్తుందన్నారు. గత పది సంవత్సరాల కాలంలో రెవెన్యూ శాఖ భయానక వాతావరణ పరిస్థితుల్లో, ఆందోళనలో, అభద్రత భాగంలో, ఉద్యోగులు ఉన్న సమయంలో మీ సంఘం ఎక్కడుందని ఘాటుగా ప్రశ్నించారు. మా సంఘానికి సరిపోలే పేరు పెట్టినంత మాత్రాన మీరు ఉద్యోగులకు నిస్వార్థంగా న్యాయం చేయగలరా అని ప్రశ్నించారు. పులి చర్మం కప్పుకున్నంత మాత్రాన కుక్క పులి కాదని ఎద్దేవ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థకు మళ్ళీ పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా ప్రయత్నాలు చేస్తామని సమావేశంలో పేర్కొన్నారు. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ శాఖ ఉంది అంటే ( ట్రెసా) కృషి మరువలేనిది అన్నారు. అనేక సంఘాలు వస్తూ ఉంటాయి పోతూ ఉంటాయి. వారి ఉచ్చులో పడి మోసపోవద్దని హెచ్చరించారు. రెవెన్యూ శాఖ అంటే ( ట్రెసా),

ట్రెసా అంటే రెవెన్యూ శాఖ అన్నారు. ట్రెసా. అంటే భరోసా, బాధ్యత, నమ్మకం, అన్నారు.గత పాలకులు రెవెన్యూ శాఖను రద్దు చేసే జీవోలు తీసే కుట్రలు జరిగినప్పుడు మీ సంఘం ఏం చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. ఉద్యోగుల ఐక్యతను చిన్నాభిన్నం చేసే కుట్ర దారులు పుట్టుకొచ్చారని భద్రంగా ఉండాలని సమావేశంలో పాల్గొన్న ఉద్యోగులకు ఉద్యోగులకు గుర్తు చేశారు. అదేవిధంగా ఉద్యోగులంతా క్షేత్రస్థాయిలో కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రెవెన్యూ శాఖ మంత్రిని కలిసినప్పుడు, రెవెన్యూ ఉద్యోగుల పట్ల సానుకూలంగా స్పందించారని గుర్తు చేశారు. జనవరి ఫిబ్రవరి వరకు కొత్త రెవెన్యూ చట్టం తీసుకొచ్చే అవకాశం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రెసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ కుమార్, రాష్ట్ర నాయకులు రాజకూర్, భారీ సంఖ్యలో రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

## లక్కీ భాస్కర్ సినిమా స్టైల్లో రాబరీ

**హైదరాబాద్ :** ఇటీవల విడుదలైన లక్కీ భాస్కర్ సినిమా.. టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారిన విషయం తెలిసిందే. వెంకీ అట్లూరీ డైరెక్షన్‌లో దుల్కర్ సల్మార్ హీరోగా నటించిన లక్కీ భాస్కర్ సినిమాలో.. కొంతమంది బ్యాంకు అధికా రులు ఎలా మోసాలకు పాల్పడతారు..? నకిలీ స్టేట్ మెంట్లు, ఫోర్జరీలతో కోట్లకు కోట్లు ఎలా కొల్లగొడతా రన్నది కళ్లకు కట్టినట్టుగా చూపించారు. అయితే.. సినిమాలో స్టాక్ మార్కెట్‌ను శాసించే ఓ వ్యక్తి కేంద్రంగా సాగే కథలో.. బ్యాంకు అధికారులంతా ఎలా భాగమై అవినీతికి అలవాటు పడతారనేది చూపించారు. అయితే.. అది కొన్ని నిజమైన సంఘటనలను ఆధారంగా చేసుకుని కల్పిత పాత్రలతో సినిమాగా తెరకెక్కించగా.. ఇక్కడ కొందరు బ్యాంకు అధికారులు మాత్రం నిజంగానే అవినీతికి పాల్పడి.. కోట్లకు కోట్లే మింగేశారు. నకిలీ చెక్కులు, ఫోర్జరీలతో ఓ ఎన్నారై ఖాతాను ఖాళీ చేసేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన.. పంజాగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది.పోలీసుల కథనం ప్రకారం.. ఆస్ట్రేలియా న్యూసౌత్ వేల్స్, సిడ్నీ క్వాకర్స్ హిల్, లవర్ గ్రోవ్‌డ్రైవ్‌లో నివాసముండే పరితోష్ ఉపాధ్యాయ్‌కు హైదరాబాద్‌లోని బేగంపేట యాక్సిస్ బ్యాంక్‌లో 2017 నుంచి ఖాతా ఉంది. అయితే.. 2024, అక్టోబర్ 21న యాక్సిస్ బ్యాంకు ఖాతాను మూసివేసినట్టుగా మెయిల్ వచ్చింది. ఆ మెయిల్ చూసుకుని పరితోష్ ఒక్కసారిగా షాక్ అయ్యారు. అదేంటని.. చూస్తే తన ఖాతా ఖాళీ అయినట్టు గుర్తించాడు.దీంతో.. బ్యాంకుకు వెళ్లి విచారించగా.. 42 చెక్కులతో డబ్బులు డ్రా చేసినట్టుగా తేలటంతో అసలు విషయం అర్థమైంది. ఎవరో నకిలీ చెక్కులతో, తన సంతకాన్ని ఫోర్జరీ చేసి డబ్బులు దోచుకున్నట్టు పరితోష్ గుర్తించాడు. ఈ విషయంపై బ్యాంకు సీఈవోను సంప్రదించగా.. ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో బాధితుడు వెంటనే పోలీసులను ఆశ్రయించాడు. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు.. దర్యాప్తు ప్రారంభించారు.అయితే.. సదరు బ్యాంకు సీనియర్ పార్ట్‌నర్ వెంకటరమణ, ఉద్యోగులైన.. సురేఖ, హరి విజయ్, శ్రీదేవి, రఘుతో కలిసి పరితోష్ ఖాతాలోని డబ్బులను కాజేసేందుకు పథకం రచించారు. పరితోష్ పేరు మీద నకిలీ చెక్కులు తయారు చేసి, దానిపై సంతకాలు ఫోర్జరీ చేసి ఖాతాదారుడికి తెలియకుండానే రూ.6.5 కోట్లు డ్రా చేసుకున్నట్టు తేలింది. అయితే.. ఇది కోర్టు రిఫర్ కేసు అయినా నెల రోజుల వరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించలేదన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. బ్యాంకుల్లో దాచుకుంటే తమ డబ్బు సురక్షితంగా ఉంటుందని భావిస్తే.. అధికారులు ఇలా చేయటం.. అది కూడా ఓ పేరున్న బ్యాంకులోని అధికారులు ఇలా మోసానికి పాల్పడటం ఖాతాదారులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది.

# ట్రెసా కమిటీ ఏకగ్రీవకం

## అధ్యక్ష కార్యదర్శులుగా మహేష్, సుమన్.





**అగ్నిధారన్యూస్ ( కలెక్టరేట్ ):** బుధవారం రోజు పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ సమీకృత కార్యాలయం లో తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయి స్ సర్వీసెస్ అసోసియేషన్ ట్రెసా ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం అనంతరం పెద్దపల్లి జిల్లాతెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ( ట్రెసా) జిల్లా అధ్యక్ష , కార్యదర్శులతో పాటు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జిల్లా సివిల్ సప్లై కార్యాలయంలో పనిచే స్తున్న డిప్యూటీ తహశీ ల్దార్ మహేష్, ప్రధాన కార్య దర్శిగా ముత్తారం మండలం తహశీల్దార్ సుమన్ నుతో పాటు, జిల్లాలో వివిధ క్యాడర్లో పనిచేస్తున్న వారిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవీందర్, ప్రధాన కార్యదర్శి గౌతమ్ కుమార్, రాజకుమార్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, రెవెన్యూ ఉద్యోగులు నూతనంగా ఎన్నిక కాబడిన కమిటీ సభ్యులందరిని ఘనంగా సన్మానించారు. అధ్యక్ష కార్యదర్శులు మహేష్, సుమన్, మాట్లాడుతూ... మా మీద నమ్మకంతో, ఏకగ్రీవంగా బాధ్యతలు అప్పగించిన జిల్లా రెవెన్యూ ఉద్యోగస్తులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి, రాష్ట్ర కమిటీ సహాయ సహకారాలతో అహర్నిశలు కృషి చేస్తామన్నారు.

గురువారం 12 డిసెంబర్ 2024
అగ్నిధార

# సూపర్ క్రేజీ టాక్.. అమెరికన్ నటితో స్ట్రీట్ ఫైటర్‌గా ధనుష్!



ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో వన్ ఆఫ్ ది లీడింగ్ స్టార్ యాక్టర్లలో ఒకడిగా నిలిచాడు ధనుష్ తెలుగు, తమిళం, పాన్ ఇండియాతోపాటు హాలీవుడ్ స్థాయిలో కూడా ధనుష్‌కు సూపర్ క్రేజ్ ఉందని తెలిసిందే. ది ఎక్స్‌ట్రార్డినరీ ఫకీర్, ది గ్రే మ్యాన్ సినిమాలతో హాలీవుడ్‌లో కూడా ఎంట్రీ ఇచ్చిన ధనుష్.. మరో సినిమా చేయబోతున్నాడన్న వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఈ సారి ధనుష్ స్ట్రీట్ ఫైటర్‌గా మారబోతున్నాడట. తాజా టాక్ ప్రకారం పాపులర్ అమెరికన్ నటి సిడ్నీ స్వీనీతో జతకట్టబోతున్నాడట. ధనుష్, సిడ్నీ స్ట్రీట్ ఫైటర్ టైటిల్‌తో రాబోతున్న సినిమాలో కలిసి నటించబోతున్నారని ఇండస్ట్రీ సర్కిల్లో కథనాలు రౌండప్ చేస్తున్నాయి. సోనీ ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని తెరకెక్కించనుందని తెలుస్తుండగా.. దీనిపై ధనుష్ లేదా మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ప్రస్తుతానికి ఈ వార్త అఫీషియల్ కాకున్నా మూవీ లవర్స్, అభిమానులు మాత్రం ధనుష్‌ను అప్పుడే స్ట్రీట్ ఫైటర్‌గా ఊహించేసుకుంటున్నారు. కాగా సిడ్నీ స్వీని అప్‌కమింగ్ స్పోర్ట్స్ బయోపిక్‌లో మాజీ ప్రొఫెషనల్ బాక్సర్ క్రిస్టీ మార్టిన్‌గా కనిపించనుంది. ధనుష్ ఖాతాలో శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో చేస్తున్న కుబేర, స్వీయ దర్శకత్వంలో ఇడ్లీ కడై, ఆనంద్ ఎల్ రాయ్ డైరెక్షన్‌లో తేరే ఇష్క్ మే సినిమాలతోపాటు అరుణ్ మథేశ్వరన్ ఇళయరాజా బయోపిక్ ఉన్నాయి. మరి రాబోయే రోజుల్లో స్ట్రీట్ ఫైటర్‌పై ఏదైనా క్లారిటీ వస్తుందేమో చూడాలి.

# నన్ను అలా పిలవకండి.. అభిమానులకు అజిత్ విజ్ఞప్తి




తమిళ అగ్ర కథానాయకుడు అజిత్ కుమార్ తన అభిమానులకు మరోసారి విజ్ఞప్తి చేశాడు. తనను (కడవులే అజిత్) దేవుడు అజిత్ అని పిలవవద్దని తెలిపాడు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా స్పెషల్ నోట్ విడుదల చేశాడు. ఇటీవల మూవీ ఈవెంట్‌లలో లేదా మీటింగ్స్‌లలో నన్ను (కా.. అజితే) కడవులే అజిత్ అని పిలుస్తున్నారు. ఈ పిలుపు నాకు ఇబ్బందిగా అనిపిస్తుంది. నేను ఇలాంటివి జీర్ణించకోలేకపోతున్నాను. దయచేసి ఇలా పిలవడం ఆపండి. నేను నా పేరుతో మాత్రమే పిలవడానికి ఇష్టపడతాను. అజిత్ అని పిలవండి చాలు.. ఇతరులను ఇబ్బంది పెట్టకుండా కష్టపడి పని చేయండి. మీ ఫ్యామిలీని జాగ్రత్తగా చూసుకోండి మరియు చట్టాన్ని గౌరవించే పౌరులుగా ఉండండి. అంటూ అజిత్ రాసుకొచ్చాడు. అయితే అజిత్ ఇంతకుముందు కూడా ఇలాంటి ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. తనను తలా  అని పిలవవద్దంటూ అభిమానులను కోరాడు. దీంతో అభిమానులకు మళ్లీ విజ్ఞప్తి చేయడంతో ఈ విషయం తమిళ ఇండస్ట్రీలో ఆసక్తికరంగా మారింది. సినిమాల విషయానికి వస్తే.. అజిత్ ప్రస్తుతం 'విదా ముయార్చి' సినిమాతో పాటు 'గుడ్ బ్యాడ్ అగ్లీ' అనే చిత్రంలో నటిస్తున్నాడు. 'విదా ముయార్చి' సినిమాకు మాగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయిక నటిస్తుంది.

# జాతి రత్నాలు డైరెక్టర్‌తో విశ్వక్‌సేన్ సినిమా



ఇటీవలే మెకానిక్ రాకీ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు విశ్వక్ సేన్  థియేటర్లలో మిక్స్‌డ్ రెస్పాన్స్ రాబట్టుకున్న ఈ చిత్రం త్వరలో ఓటీటీలో సందడి చేసేందుకు రెడీ అవుతోంది. కాగా ఇప్పుడిక కొత్త సినిమా అప్‌డేట్‌తో అందరి ముందుకొచ్చాడు విశ్వక్‌సేన్. ఇంతకీ నెక్ట్స్ సినిమా ఏ డైరెక్టర్‌తో చేస్తున్నాడనేదే కదా.. మీ డౌటు. జాతి రత్నాలు సినిమాతో డైరెక్టర్‌గా సూపర్ బ్రేక్ అందుకున్న అనుదీప్ కేవీతో కొత్త సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. అంతేకాదు. ఈ సినిమా టైటిల్ లుక్ కూడా విడుదల చేశారు మేకర్స్. ఈ చిత్రానికి ఫంకీ టైటిల్‌ను ఫిక్స్ చేశారు. సినిమా ఫన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతున్నట్టు అనౌన్స్‌మెంట్ పోస్టర్ ద్వారా చెప్పి క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు అనుదీప్. నేడు పూజా సెర్మనీ జరుగగా.. సంక్రాంతి 2025 తర్వాత రెగ్యులర్ షూటింగ్ మొదలు కానున్నట్టు ఇన్‌సైడ్ టాక్. ఆషికా రంగనాథ్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్నట్టు సమాచారం. దీనిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం అనుదీప్ మార్క్ హ్యూమర్ టచ్‌తో సాగే ఎలిమెంట్స్‌తో ఉండబోతున్నదని టైటిల్ లుక్ క్లారిటీ ఇచ్చేస్తుంది. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు. మరిన్ని వివరాలపై రానున్న రోజుల్లో క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్.

# తలైవా బర్త్‌డే స్పెషల్.. రజనీ అభిమానులకు డబుల్ ట్రీట్



ఇండియన్ సూపర్ స్టార్ రజనీకాంత్ రేపు (12న) తన 74వ పుట్టినరోజు జరుపుకుంటున్న విషయం తెలిసిందే. మరోవైపు సినిమా ఇండస్ట్రీలో 50 ఏళ్లు పూర్తి చేసుకోబోతున్నాడు. ఇదిలావుంటే ఆయన బర్త్‌డే కోసం అభిమానులు ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. 'వెట్టాయన్' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న తలైవా ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' అనే చిత్రంలో నటిస్తున్నాడు. ఈ సినిమాను సన్ పిక్చర్స్ నిర్మిస్తుండగా.. నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్, చౌబిన్ సాహీర్, శృతి హాసన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తమిళ చిత్రసీమలో ఉన్న టాప్ దర్శకుల్లో ఒకరైన లోకేష్ కనగరాజ్‌తో రజనీకాంత్ జోడీ కట్టుతుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. గోల్డ్ స్మగ్లింగ్‌కు సంబంధించిన కథాంశంగా ఈ చిత్రం రూపొందుతుండగా ఇప్పటికే విడుదలైన ప్రోమో ఆకట్టుకుంటుంది. అయితే ఈ సినిమా నుంచి తలైవా బర్త్ డే కానుకగా.. రిలీజ్ డేట్‌తో పాటు స్పెషల్ గ్లింప్స్ వదలనున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై ఈరోజు రాత్రి క్లారిటీ రానుంది. మరోవైపు తలైవా నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం 'జైలర్'. గతేడాది ప్రేక్షకుల ముందుకు వచ్చి ఈ చిత్రం రూ.600 కోట్లకు పైగా వసూలు చేసింది. సన్ పిక్చర్స్ నిర్మాణంలో వచ్చిన ఈ సినిమాకు నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహించాడు. అయితే ఈ సినిమాకు సీక్వెల్ ఉంటుందని దర్శకుడు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సినిమా రెండో భాగానికి కూడా నెల్సన్ దర్శకత్వం వహించనున్నాడు. అయితే ఈ మూవీ అనౌన్స్‌మెంట్‌ను కూడా తలైవా బర్త్‌డే రోజు ప్లాన్ చేసినట్లు తెలుస్తుంది. దీంతో రజనీ అభిమానులు రెట్టింపు ఆనందంలో ఉన్నారు.



# కుటుంబ వివాదంపై స్పందించిన మంచు విష్ణు

ప్రముఖ సినీ నటుడు మంచు మోహన్ బాబు.. అతడి కుమారుడు మంచు మనోజ్‌ల మధ్య గొడవ జరుగుతున్న విషయం తెలిసిందే. కుటుంబ వివాదం నేపథ్యంలో ప్రస్తుతం మోహన్ బాబు ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. అయితే ఈ విషయంపై తాజాగా మోహన్ బాబు పెద్ద కొడుకు మంచు విష్ణు స్పందించాడు. ప్రతి ఇంట్లోనూ సమస్యలు ఉంటాయి. ఆ సమస్యలు పరిష్కారం అవ్వాలని పెద్దలు కోరుకుంటారు. ఈ విషయంలో ఎవరో ఒకరు తగ్గుతారు అనేది ఒక హోప్ ఉంది. ఈ విషయంపై మాట్లాడటానికి చాలా ఎమోషనల్ అవుతున్నాను. మా నాన్న ఏదైనా తప్పు చేసి ఉంటే అది మమ్మల్ని విపరీతంగా ప్రేమించడం. నేను మీడియా మిత్రులకు ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నా. ఈ విషయాన్ని సెన్సేషన్ చేయకండి. ప్రజల్లో మాకు గుర్తింపు ఉంది. ప్రజల్లోకి తీసుకువెళ్లడం కరెక్టే కానీ కొంతమంది వారి లిమిట్స్ దాటి వ్యవహరిస్తున్నారు. దీని వలన మా అమ్మ ఆస్పత్రిలో చేరింది. ఇంటికి పెద్ద కొడుకుగా నేను చాలా బాధపడుతున్నా. నిన్న జరిగిన ఘర్షణలో మా నాన్నకు కూడా గాయాలు అయ్యాయి. నేను కన్నప్ప పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కోసం అమెరికాలో ఉన్నప్పుడు ఇంట్లో గొడవ జరుగుతుందని నాకు ఫోన్ వచ్చింది. ఈ విషయం తెలియగానే అన్నీ ఆపుకోని వచ్చేశాను. కుటుంబం ఇంపార్టెంట్. నిన్న మార్నింగ్ ఇక్కడికి వచ్చాను. నేను లేని మూడు నాలుగు రోజుల్లో ఇంత జరిగింది. నిన్న జరిగిన ఘటనలో ఒక రిపోర్టర్‌కు గాయలు అయ్యాయి. ఇది అనుకోకుండా జరిగింది. ఉద్దేశపూర్వకంగా ఎవరిని హర్ట్ చేయాలి అనుకోలేదు దయచేసి మా నాన్నపై దుష్ప్రచారాలు చేయొద్దు అంటూ విష్ణు కోరాడు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed  at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli  Pin co.505172  State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com